**తరంగాలు**

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

18 డిసెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 180

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# నిర్యాణము

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సర మార్గశిర శు॥ సప్తమి తేది. 08-12-2024 ఆదివారం ఉ॥ 1.08 ని॥లకు మా తండ్రి గారైన



## కీ॥శే॥ దుబ్బాక చంద్రయ్య గారు

స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.

తేది : 18-12-2024 బుధవారం ఉ॥ 11.45 గం॥లకు

**పెద్దకర్మ సహపంక్తి భోజనము జరుగు**

**కార్యస్థలము :** మా స్వగృహం, గ్రా॥ కోడూరు, మం॥ రఘునాథ్‌పల్లి, జి॥ జనగాం.

ఇట్లు

భార్య : దుబ్బాక శోభారాణి

కుమారుడు - కోడలు : దుబ్బాక అజిత్‌కుమార్ - స్వాతి

# తరంగాలు

## రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



ఎడిటర్ : గద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

18 డిసెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 180

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## హైదరాబాద్‌కు రాష్ట్రపతి

- ఘన స్వాగతం పలికిన గవర్నర్, సీఎం
- శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్ర పర్యటన

తరంగాలు హైదరాబాద్

శీతాకాల విడిది నిమిత్తం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం హైదరాబాద్ విచ్చేశారు. సాయంత్రం 5.15 గంటలకు ప్రత్యేక విమానంలో హకీంపేట విమానాశ్రయం చేరుకున్న ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దనసరి అన సూయ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, త్రివిధ దళాల అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ద్రౌపదిముర్ము హకీంపేట నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. శీతాకాల విడిదిలో భాగంగా ఈ నెల 21 వరకు ఐదు రోజుల పాటు రాష్ట్రంలో

-మిగతా 2 లో




# రుణాలపై వాడీవేడిగా చర్చ

- అప్పులకుప్పపై సభలో అధికార ప్రతిపక్షాల వాగ్యుద్ధం
- ఏడాదిలో రూ.1.27 లక్షల కోట్ల అప్పేంటి?
- ఇలాగైతే ఐదేండ్లలో 6.37 లక్షల కోట్లకు అప్పు : హరీశ్‌రావు
- మీరు చేసిన అప్పులు, వడ్డీలకే రూ.66 వేల కోట్లు కట్టాం
- ప్రతిపైసాకూ జవాబుదారీతనంగా ఉంటాం..మీ మాదిరిగా లెక్కలు దాచం
- కావాలంటే ప్రత్యేకంగా దీనిపైనే చర్చించేందుకు మేం రెడీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తరంగాలు–హైదరాబాద్

శాసనసభలో మంగళవారం ప్రశ్నో త్తరాల సమయంలో ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై వాడీవేడిగా చర్చ నడిచింది. అప్పులకు కారణం మీరంటే..మీరే కారణమంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లకు దారి తీసింది. 'ఏడాదిలో రూ.1.27 లక్షల కోట్ల అప్పేంటి? ఇలాగైతే ఐదేండ్లలో రాష్ట్ర అప్పు

-మిగతా 2 లో



## పేదల జోలికి వెళ్లం

- జులై 19' కటాఫ్ డేట్
- ఆ తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలు కూల్చేస్తాం
- హైడ్రా కమిషనర్ ఐజీ రంగనాథ్ హెచ్చరిక

కూకట్‌పల్లి

ఈ ఏడాది జులై 19 తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ ఐజీ రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో హైడ్రా పేరు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. పార్కులు,

-మిగతా 2 లో



## మూడు రోజుల్లో.. మూడు బిల్లులు

- ఓ వైపు బిజినెస్.. మరోవైపు ఆందోళనలు
- అసెంబ్లీలో లగచర్ల ఘటనపై చర్చకు రెండోరోజు విపక్షాల పట్టు
- సభావేదికగా ఇరుపక్షాల 'రాజకీయం'

హైదరాబాద్

రాష్ట్ర శాసనసభ సమావేశాలు మంగళవారం రసవత్తరంగా సాగాయి. ఒకవైపు సర్కారు బిజినెస్ నడిపిస్తుండగా, మరోవైపు విపక్షాలు లగచర్లతోపాటు ఆరు గ్యారెంటీలపై చర్చకు పట్టుబట్టాయి. వాయిదా తీర్మానాల కోసం బీఆర్ఎస్, బీజేపీ డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల నిరసనల మధ్యే అసెంబ్లీ మూడు కీలక బిల్లులను ఆమోదించింది.

-మిగతా 2 లో



## కేటీఆర్‌పై విచారణకు రంగం సిద్ధం

గవర్నర్ అనుమతి లేఖను పంపిన సీఎస్ శాంతికుమారి

హైదరాబాద్

ఫార్ములా వన్ (ఈ కార్) రేసుకు సంబంధించి మాజీ మంత్రి, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించేందుకు రంగం సిద్ధమైంది. ఇందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో సోమ వారం

-మిగతా 2 లో

# జమిలి బిల్లు రాజ్యాంగ విరుద్ధం



- బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించిన ప్రతిపక్షం
- మద్దతిచ్చిన టీడీపీ, జనసేన
- తీవ్ర వ్యతిరేకతతో బిల్లును జేపీసీకి పంపిన కేంద్రం
- బిల్లుకు మద్దతుగా మాట్లాడని జేడీయూ

తరంగాలు న్యూఢిల్లీ

ఫెడరలిజంతో సహా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' లక్ష్యంగా రూపొందించిన వివాదాస్పద రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతిపక్ష పార్టీలు ముక్తకంఠంతో వ్యతిరేకించాయి.. ఈ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని, ప్రజాస్వామ్య స్వరూపం, సమాఖ్య వాదంపై దాడి చేస్తుందని పేర్కొన్నాయి. అందుకు ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. రాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం, ఎలా కేంద్ర పదవీకాలంలోకి మార్చుతారని ప్రశ్నించాయి. అలా మార్చడం సాధ్యం కాదని తెలిపాయి. లోక్‌సభ,

-మిగతా 2 లో




## లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

న్యూఢిల్లీ,

ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించేందుకు రూపొందించిన బిల్లు మంగళవారం లోక్‌సభ ముందుకు వెళ్లింది. దీనికోసం ప్రతిపాదించిన

-మిగతా 2 లో


## ఢిల్లీలో తారాస్థాయికి వాయు పొల్యూషన్

- ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 421

తరంగాలు న్యూఢిల్లీ,

దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి తీవ్ర స్థాయికి చేరింది. మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 400 మార్క్‌ను దాటింది. గాలి కాలుష్యానికి తోడు చలి తీవ్రతకూడా పెరిగింది. ఢిల్లీలో ఈ సీజన్‌లో అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 5 డిగ్రీల కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ డేటా ప్రకారం..

-మిగతా 2 లో



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# రుణాలపై వాడీవేడిగా చర్చ

(మొదటి తరువాయి)

6.37 లక్షల కోట్లకు చేరుకుంటుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో చేసిన అప్పు కేవలం రూ.4.17 లక్షల కోట్లే' అని హరీశ్‌రావు వివరించగా.. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అందులో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకే రూ.66 వేల కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం 40 వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను మాపై రుద్దిపోయింది. వాటిని క్లియర్ చేసుకుంటూ వస్తున్నాం. గత ప్రభుత్వం మాదిరిగా అప్పుల లెక్కలు దాచం. ప్రజల ప్రతిపైసాకూ జవాబుదారీగా ఉంటాం. ఇది లఘు చర్చ కాదు. ప్రశ్నోత్తరాల సమయం. ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేశాం. ప్రతిపక్ష సభ్యులు అడుగుతున్నారు కాబట్టి దీనిపై మరోమారు సుదీర్ఘంగా చర్చించేందుకు మేం సిద్ధం' అని కౌంటర్ ఇచ్చారు. ఇలా ఇద్దరి మధ్యా అరగంటకుపైగా చర్చ నడిచింది.

**అప్పులు రాష్ట్రానికి క్షేమకరం కాదు : హరీశ్‌రావు**

రాష్ట్రంలో ఎఫ్ఆర్‌బీఎం, దాని కిందకు రాని రుణాలపై టి.హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి భట్టి విక్రమార్క సమాధానమిచ్చారు. 2024 నవంబర్ నాటికి ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాలకు గ్యారంటీ ఇచ్చింది రూ. 51,277.71 కోట్లు, డ్రా చేసిన మొత్తం రూ.51,891,44 కోట్లు, 2023 డిసెంబర్ నుంచి 2024 నవంబర్ వరకు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బీఎం రుణాలు రూ.52,118 కోట్లు, అదే సమయంలో కార్పొరేషన్లు, ఎస్పివిలు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బీఎం యేతర రుణాలు రూ.61,991 కోట్లు, ప్రభుత్వ పూచీ లేకుండా ప్రభుత్వ రంగ సంస్థలు నవంబర్ 30వరకు తీసుకున్న రుణాలు రూ.10,099.70 కోట్లు అని వివరించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ..ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1,27,208 కోట్ల అప్పు చేసిందనీ, ఇలాగైతే ఐదేండ్లలో రూ.6,37,047 కోట్లకు చేరుకుంటుందని వివరించారు. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు క్షేమకరం కాదని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో చేసిన అప్పు 4,17,496 కోట్లు మాత్రమే అని చెప్పారు. అంత అప్పు కావడానికి వరుసగా రెండేండ్లు కరోనాతో ఆర్థిక సంక్షోభం నెలకొనడం, 1.7 శాతం అదనంగా తీసుకునేందుకు కేంద్రం అనుమతి ఇవ్వడం వల్లనే చేరిందని చెప్పారు.

**ప్రశ్నోత్తరాల సమయంలో ఉపన్యాసాలేంటి? రూల్స్ బుక్‌ను మార్చేశారు : మంత్రి భట్టి**

మంత్రి భట్టి జోక్యం చేసుకుని మాట్లాడుతూ..'ఇది క్వశ్చన్ అవర్. స్వల్పకాల చర్చ మాదిరిగా హరీశ్‌రావు ఉపన్యాసమేంటి? ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు మాత్రమే ఇస్తారు. చర్చ ఉండదు. కావాలంటే ఇదే అంశంపై సభలో ప్రత్యేకంగా చర్చ పెడుదాం. ప్రతి పైసాకు జవాబుదారీగా ఉంటాం. గతంలోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేశాం' అని అన్నారు. హరీశ్‌రావు సత్యదూరపు మాటలు మాట్లాడటం తగదన్నారు. బహుషా నిజాలు మాట్లాడితే వారి తలలు పగిలిపోతాయో ఏమో? అని చురకలు అంటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శాసనసభ రూల్స్ బుక్ నిబంధనలను మార్చేశారని విమర్శించారు. సభలో ప్లకార్డులు ప్రదర్శించొద్దు..నినాదాలు చేయొద్దు అని స్పష్టంగా ఉన్నా ఇదేం పద్ధతి అని ప్రశ్నించారు. 'సభాసాక్షిగా గత సీఎం దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు..ఇచ్చారా? డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారా? ఉద్యోగాలు ఇచ్చారా?' అని కడిగిపారేశారు. బీఆర్ఎస్ సభ్యులు సభా నియమాలు, నిబంధనలు గురించి మాట్లాడితే విడ్డూరంగా ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకు రూ.66 వేలు కట్టామనీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నామని అన్నారు. వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇవ్వొద్దా? దానిపై ప్రివిలైజ్ మోషన్ ఏంటి? అప్పులు తీసుకున్న ప్రతి పైసాకూ లెక్క ఉంది. గత ప్రభుత్వం మాదిరిగా మేం దాచిపెట్టలేదు. కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న రుణాలు ఏనాడైనా చూపెట్టారా? రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎప్పుడైనా తాము చర్చకు సిద్ధం ' అని ప్రకటించారు. తమ ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.52 వేల కోట్లే అని చెప్పారు. గత ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు బకాయి పడితే తాము చెల్లిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.40 వేల కోట్ల రూపాయలను పెండింగ్ పెట్టిందని విమర్శించారు. తాము వాటిని క్లియర్ చేస్తూ పోతున్నామన్నారు. రైతుల నుంచి ప్రతి గింజా కొంటున్నామనీ, సన్నాలకు రూ.500 బోనస్ కూడా చెల్లిస్తున్నామని చెప్పారు. రైతుల ఖాతాల్లో మూడు రోజుల్లోనే డబ్బులు వేస్తున్నామని చెప్పారు.

# జమిలి బిల్లు రాజ్యాంగ విరుద్ధం

(మొదటి తరువాయి)

అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు ఉద్దేశించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును, లోక్‌సభ ఎన్నికలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడా ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రవేశపెట్ట డాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అలాగే బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఓటింగ్ కోరాయి. ఈ ఓటింగ్‌లో 269 మంది సభ్యులు రాజ్యాంగ సవరణ బిల్లును సమర్పించడానికి మద్దతు ఇచ్చారు. దీనికి మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. 198 మంది సభ్యులు బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించారు. ప్రజెంటేషన్ దశలోనే తీవ్ర వ్యతిరేకత రావడంతో, వివాదాస్పద బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపిస్తామని కేంద్ర ప్రభుత్వం సభకు హామీ ఇచ్చింది. నిబంధనల మేరకు తీర్మానం తీసుకురానున్నట్టు న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అన్నారు. మనీష్ తివారీ, గౌరవ్ గొగొరు (కాంగ్రెస్), అమ్రారామ్ (సీపీఐ(ఎం), ధర్మేంద్ర యాదవ్ (ఎస్పీ), టిఆర్ బాలు (డీఎంకే), కళ్యాణ్ బెనర్జీ (టీఎంసీ), సుప్రియా సూలే (ఎన్‌సీపీ), అనిల్ దేశారు (శివసేన ఠాక్రే), మహ్మద్ బషీర్ (ఐయూఎంఎల్), అసదుద్దీన్ ఓవైసీ (ఎంఐఎం), ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్ (ఆర్ఎస్పీ) వంటి ప్రతిపక్ష ఎంపీలు దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. టీడీపీ, శివసేన శిండే వర్గం బిల్లుకు మద్దతు పలికాయి. కేంద్ర హౌం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు, పెమ్మసాని చంద్రశేఖర్ (టీడీపీ), శ్రీకాంత్ ఏక్‌నాథ్ శిండే (శివసేన శిండే) మాట్లాడుతూ బిల్లును సమర్థించారు.

**బిల్లుకు మద్దతుగా మాట్లాడని జేడీయూ**

ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రధాన భాగమైన జేడీయూ నుంచి ఎవరూ బిల్లుకు మద్దతుగా మాట్లాడలేదు.'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అనే భావన రాజ్యాంగంలోని ఫెడరలిజంతో సహా ప్రాథమిక సూత్రాలకు విరుద్ధమని ప్రతిపక్ష సభ్యులు అన్నారు. 'బిల్లులోని నిబంధనలు చట్టాన్ని రూపొందించే సభ అధికార పరిధిని ఉల్లంఘిస్తాయి. లోక్‌సభ పదవీకాలం ప్రకారం శాసన సభల పదవీకాలం నిర్ణయించబడదు. చట్టసభలు విడివిడిగా ఉంటాయి. ఈ బిల్లుతో అధిక కేంద్రీకరణ అమలులోకి వస్తుంది. ఒక వ్యక్తి కోరికల నెరవేర్పు కోసమే ఈ బిల్లులను తెస్తున్నారు.

' అని ప్రతిపక్ష ఎంపీలు విమర్శించారు. సమగ్ర అధ్యయనం, విస్తృత చర్చల తర్వాతే బిల్లు తీసుకొచ్చామని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిందని తెలిపారు. కమిటీ రాజకీయ పార్టీల అభిప్రాయాలను కూడా కోరిందని, 31 పార్టీలు అనుకూలంగా నిలిచాయని, కేవలం 15 పార్టీలు మాత్రమే వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధం కాదని మేఘ్వాల్ అన్నారు. బిల్లులు క్యాబినెట్ పరిశీలనకు వచ్చినప్పుడు జేపీసీ పరిశీలనకు వదిలేయాలని ప్రధాని ఇప్పటికే చెప్పారని హౌం మంత్రి అమిత్ షా అన్నారు.


## కేటీఆర్‌పై విచారణకు రంగం సిద్ధం



(మొదటి తరువాయి)

నాటి రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించిన ప్రకారం గవర్నర్ అనుమతించిన విషయాన్ని పేర్కొంటూ సదరు లేఖను ఏసీబీకి పంపాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను విచారించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి%ా%'గవర్నర్ అనుమతి లేఖ'ను మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో ఏసీబీకి పంపారు. సోమవారం నిర్వహించిన క్యాబినెట్‌లో ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంపైన, విద్యుత్తు వ్యవహారాలకు సంబంధించి జస్టిస్ మదన్ లోకూర్ ఇచ్చిన నివేదికపైనా సమగ్రంగా చర్చించారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది.

## ఢిల్లీలో తారాస్థాయికి వాయు పొల్యూషన్



(మొదటి తరువాయి)

ఢిల్లీలో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 421గా నమోదయ్యాయి. నగరంలోని 37 మానిటరింగ్ స్టేషన్లలోని 26 స్టేషన్లు 400 మార్క్‌ను దాటాయి. జహంగీర్‌పురిలో ఏక్యూఐ లెవల్స్ 466గా నమోదయ్యాయి. ఆనంద్ విహార్‌లో 465, బవానా ప్రాంతంలో 465, రోహిణి ప్రాంతంలో 462, లజ్‌పత్ నగర్‌లో 461, అశోక్ విహార్‌లో 456, పంజాబి భాగ్‌లో 452గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. రాజధానిలో కాలుష్యం మరోసారి తీవ్రస్థాయికి చేరడంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గాలి నాణ్యత పెంచేందుకు చర్యలు చేపట్టింది. మంగళవారం నుంచి ఢిల్లీలో మరోసారి గ్రాఫ్ 4 ఆంక్షలను విధించినట్లు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించారు

## హైదరాబాద్‌కు రాష్ట్రపతి

(మొదటి తరువాయి)

బస చేయనున్నారు. బుధవారం ఆమె పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం, అధికారులు, పౌరులతో రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హౌం కార్యక్రమం నిర్వహిస్తారు.

## పేదల జోలికి వెళ్లం

(మొదటి తరువాయి)

నాలాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ఇండ్లు కట్టిన అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన హైడ్రా నుంచి తాజాగా కీలక ప్రకటన వచ్చింది. మంగళవారం మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లి మండలం ఖైతలాపూర్ పరిధిలోని కాముని చెరువుతో పాటు మైసమ్మ చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ చెరువులో నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని హెచ్చరిం చారు. హైడ్రా 2024 జులైలో ఆవిర్భవించిందని, అప్పటికే నివాసం ఉంటే ఆ నివాసాల జోలికి హైడ్రా వెళ్లదని చెప్పారు. అయితే ఈ నిబంధన వాణిజ్య సముదాయాలకు వర్తించదని స్పష్టం చేశారు. అలాగే సంబంధిత ప్రభుత్వ విభాగాల అనుమతులున్న నిర్మాణాల జోలికి కూడా హైడ్రా వెళ్లదన్నారు. హైడ్రా ఆవిర్భవించిన తర్వాత జరిగిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని, దాంతోపాటే ఎలాంటి పర్మిషన్స్ లేకుండా కడుతున్న వాటిని సైతం కూల్చేస్తామని తెలిపారు. నూతనంగా తీసుకున్న అనుమతులను సైతం పరిశీలిస్తామన్నారు. సర్కారు విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణ కోసం హైడ్రా పని చేస్తోందన్నారు. పేదల జోలికి హైడ్రా వెళ్లదని, వాళ్ల ఇండ్లను కూల్చేస్తామనే ప్రచారాలను నమ్మొద్దని రంగనాథ్ స్పష్టం చేశారు. కాగా, హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో కాముని చెరువుని పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో హెచ్ఎండీఏ, హైడ్రా అధికారులు పరిశీలించారు.

## మూడు రోజుల్లో.. మూడు బిల్లులు

(మొదటి తరువాయి)

యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లుతోపాటు తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లుకు సైతం అసెంబ్లీ గ్రీన్‌సిగల్ ఇచ్చింది. ఎలాంటి చర్చ లేకుండానే ఈ మూడు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ అనంతరం సభ బుధవారానికి వాయిదా పడింది. దాదాపు 50 నిమిషాలు సభ జరగగా, బీఆర్ఎస్ సభ్యులు నిలబడే ఉన్నారు. ఇరుపక్షాలు పోటాపోటీ పేపర్ క్లిప్పింగులను ప్రదర్శిం చాయి. బీఆర్ఎస్ లగచర్ల ఘటనని, కాంగ్రెస్ ఖమ్మం రైతుల బేడీలకు సంబంధించి పేపర్ క్లిప్పింగులను సభలో చూపించాయి.ప్రశ్నోత్తరాలు, జీరో అవర్ అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు సభ తిరిగి ప్రారంభమైంది. స్పీకర్ ప్రసాద్‌కుమార్ వచ్చిరాగానే బీఆర్ఎస్ సభ్యులు 'హెలో స్పీకర్ సర్.. ఎలా ఉన్నారు..తిన్నారా ' అంటూ వ్యాఖ్యానాలు చేశారు. దీనికి స్పీకర్ నవ్వుతూ 'ప్రభుత్వ బిల్లులకు సహకరించాలి. మీకు మైక్ ఇస్తాను. సీట్లల్లో కూర్చోండి.. నిలబడటం సరికాదు' అని పదే పదే చెప్పారు. ఉదయమే నల్లచొక్కాలతో వచ్చిన బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ రాగానే నిరసనను తిరిగి కొనసాగించారు. నినాదాలు చేశారు. వారికితోడు బీజేపీ సభ్యులు సైతం ఆరు గ్యారెంటీలకు చట్టరూపం ఎప్పుడు కల్పిస్తారంటూ ప్రశ్నిం చారు. లగచర్ల ఘటన, ఆరు గ్యారెంటీలపై ప్రతిపక్షాలు పట్టుబడుతూ స్టాండింగ్ పొజిషన్ తీసుకున్నాయి. కొద్దిసేపటి తర్వాత బీజేపీ సభ్యులు బైటాయించారు. మళ్లీ స్పీకర్ స్పందిస్తూ సభా కార్యకలాపాలను కొనసాగించేందుకు సహకరిం చాలనీ, బిల్లులపై చర్చలో పాల్గొనాలని సూచిం చారు. అయినా పట్టు వీడకుండా స్పీకర్ పోడియం వద్దకు వచ్చేందుకు ఇరుపక్షాలు ప్రయత్నించాయి. దీంతో స్పీకర్ మార్షల్స్‌ను సభలోకి పిలిచి బీఆర్ఎస్, బీజేపీ పక్షాలను నిలువరించారు. ముందుకు రాకుండా అడ్డుకున్నారు.

## లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

(మొదటి తరువాయి)

129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం సభలో ప్రశేపెట్టింది. ఈ బిల్లులను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సభలో ప్రవేశపెట్టారు. విస్తృత సంప్రదింపులు జరిపేందుకు గానూ పార్లమెంటు ఉభయసభల ఉమ్మడి కమిటీకి ఈ బిల్లును సిఫారసు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మేఘ్వాల్ కోరారు. ఎంపీల సంఖ్య ఆధారంగా ఆయా పార్టీలకు ఈ కమిటీలో చోటు కల్పించనున్నారు. ఏ పార్టీ తరఫున ఎంతమంది సభ్యులు ఉంటారో స్పీకర్ సాయంత్రానికి ప్రకటించనున్నారు. అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ నుంచి కమిటీ చైర్మన్ ఉండనున్నారు. కమిటీలో ఉండేందుకు ఎంపీల పేర్లను ఇవాళే ప్రతిపాదించాలని రాజకీయ పార్టీలను స్పీకర్ కోరనున్నారు. ప్రాథమికంగా ఈ కమిటీ కాలపరిమితి 90 రోజులు విధించనున్నారు. తర్వాత ఈ గడువును పొడిగించే అవకాశం ఉంది. కాగా, జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు 32 రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వగా, 15 పార్టీలు వ్యతిరేకించినట్టు ఇప్పటికే రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ప్రకటించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. అసలు జమిలి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న చర్చ పెద్దయెత్తున జరుగుతున్నది. జమిలి ఎన్నికలకు అపాయింటెడ్ తేదీగా లోక్‌సభ తొలిసారి సమావేశమైన రోజును గుర్తించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. ఈ లెక్కన ఈ లోక్‌సభ తొలి సమావేశం గత జూన్ 24న జరిగింది. అంటే లోక్‌సభ కాలపరిమితి తీరిపోయే నాటికి అంటే జూన్ 24, 2029లోపు జమిలి ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. దీన్ని విశ్లేషిస్తే, 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఆలేరు రెవెన్యూ డివిజన్, రఘునాథపురం మండలం గురించి అసెంబ్లీలో ప్రస్తావించినా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 17(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అసెంబ్లీలో మాట్లాడుతూ ఆలేరు మండలాన్ని రెవెన్యూ డివిజన్గా, రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని బీర్ల ఐలయ్య అసెంబ్లీ లో ప్రస్తావించారు.దీంతో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి కలెక్టర్ తో సమాచారం సేకరించిన అనంతరం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రెవెన్యూ డివిజన్ ల ఏర్పాటు శాస్త్రీయంగా జరగలేదన్నారు. జనాభా,విస్తీర్ణం, పరిపాలన సౌలభ్యం ప్రాతిపదికన రెవెన్యూ డివిజన్ ల ఏర్పాటు జరగలేదన్నారు. ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని కొత్త డివిజన్లు, కొత్త మండలాలు ఏర్పాటు చేసింది, కానీ రైతుల, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేయలేదన్నారు. రాష్ట్రంలో చాల చోట్ల రెవెన్యూకు సంబంధించిన అనేక భూ సమస్యలు పెరిగాయని, అనేకం అపరిష్కృతంగా ఉండడంతో



ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అందుకే ప్రభుత్వం కొత్త రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూన్నారన్నారు.కొత్త డివిజన్లతో ప్రజలు ప్రయోజనం పొందుతారన్నారు.ప్రస్తుతం ఆర్డీవోలను కలిసేందుకు రైతులు, భూమి హక్కుదారులు 50-70 కిలోమీటర్ల కంటే ఎక్కువ ప్రయాణిస్తున్నారని చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలకు రెండే రెవిన్యూ డివిజన్లు ఉన్నాయని భువనగిరి రెవెన్యూ డివిజన్ పైన అధిక పని భారం పడుతుందన్నారు.ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అనేది ఆలేరు ప్రజల చిరకాల కోరిక, ఆలేరుని రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో దాదాపు 8 మండలాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.దానితో పాటు రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని దయచేసి ఈప్రజాప్రభుత్వంలో మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. మోటకొండూరు మండలంలో దగ్గర ఉన్న అన్ని గ్రామాలను పరిగణలోకి తీసుకోకుండా దూరంగా ఉన్న గ్రామాలను కలపడం వల్ల ఇబ్బంది గా ఉందన్నారు. ఇలాంటివి దగ్గర ఉన్న మండలంలో ఏర్పాటు చేయాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు.

# మఠంపల్లి తహసీల్దార్ ను సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**మఠంపల్లి, డిసంబర్ 17(తరంగాలు),** సూర్యాపేట జిల్లా మఠంపల్లి తహసీల్దార్ మంగనాయక్ ను మంగళవారం ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు దేవపంగు బాబు ఆధ్వర్యంలో గౌరవంగా అత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈసందర్బంగా తహసీల్దార్ మంగ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న విలేఖరుల సమస్యలపై ప్రభుత్వ పరంగా తాను స్పందిస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గోలి లచ్చిరెడ్డి, మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

-రాగిరి రితీష్



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు17(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు 25వేల ఆర్థిక సహాయం అందించిన అనంతరం రాగిరి రితీష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల బోధనను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.ఆయన తండ్రి రాగిరి సంజీవ స్మారకార్థం ప్రైవేటు ఉపాధ్యాయురాలి నియామకం కోసం ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. చదువుకు ఏవి ఆటంకం కావని, మనసుపెట్టి విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థాయిలో ఉండవచ్చని అన్నారు. భవిష్యత్తులో ప్రాథమిక పాఠశాల అవసరాల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీపతి నరేందర్, ఉపాధ్యాయురాలు మడూరి విజయ, మను శ్రీ, పాఠశాల యాజమాన్య కమిటీ మాజీ చైర్మన్ బొట్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 17(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్ పార్టీ మండల శ్రేణులు.తెలంగాణ రాష్ట్రం కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామంలో పచ్చని పంట పొలాలను చూసి కండ్లుమండిన రేవంత్ రెడ్డి సర్కార్ ఫార్మాసిటీ పేరుతో భూములను లాక్కోవాలని చూస్తే లగచర్ల గ్రామం చైతన్యవంతమైన రైతులు తిరగబడినందుకు రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలను మానుకొని ఇకనైనా రేవంత్ రెడ్డి సర్కార్ కి బుద్ధి ప్రసాదించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేసి, రేవంత్ రెడ్డి సర్కార్ ని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్



చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, సెక్రటరీజనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాష బోయిన ఉప్పలయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, ప్రధాన కార్యదర్శులు గజ్జెల్లి శంకర్, అబ్బ సాయిలు, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, టిఆర్ఎస్వి అధ్యక్షులు చుంచు నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎలగందుల విజయ్, మాజీ సర్పంచులు కోల సత్తయ్య గౌడ్, కొడిమాల యాదగిరి గౌడ్, పెండెం పురుషోత్తం నేత, మండల నాయకులు సోలిపురం రామ్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సైదులు,స్వామి, సింగారం గ్రామ నాయకులు శ్రీహరి, లక్ష్మీనారాయణ, మల్లేష్ గౌడ్, కృష్ణారెడ్డి, యాదగిరి, సిద్ధులు, అంజయ్య, ప్రవీణ్ రెడ్డి, పరశురాములు, మైసయ్య,ఎండి రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీ బృందం ఉపాధి హామీ బృందంతో కో-ఆర్డినేషన్ మీటింగ్







**ఆలేరు ఆర్సీ, డిసెంబరు17 (తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల ప్రజా పరిషత్ నందు మంగళవారం రోజు 14 వ విడత సామాజిక తనిఖీ బృందం వారితో కో-ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు నాయక్ మాట్లాడుతూ సామాజిక తనిఖీ బృందం సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ పథకం సిబ్బంది,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు సమన్వయం చేసుకుంటూ విధులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాములునాయక్, సూపరింటెండెంట్ ఇంచార్జి ఎంపీఓ ఏ లోకేశ్వర్ రెడ్డి, సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పీ గంగారామ్, ఏపీఓ బి రమేష్ గౌడ్, ఈసీ ఎస్ శ్రీనివాస్ గౌడ్, టీఏలు ఏ మల్లేష్ యాదవ్, డి శ్రీశైలం గౌడ్, జే యాదిరెడ్డి, డి నిర్మల, కంప్యూటర్ అపరేటర్లు బి శ్రావణ్ కుమార్, ఎండీ మజీద్,పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ బృందం డిఆర్పీలు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులు ఖండించండి

-సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు





**కేసముద్రం, డిసెంబర్ 17, (తరంగాలు)** కేసముద్రం,ఇనుగుర్తి మండలాల గ్రామపంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్నా సందర్భంగా పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయడం బాధాకరమని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి చాలీచాలని వేతనాలతో పనులు చేస్తున్న ఎస్సీ ,ఎస్టీ ,బీసీ వెనుకబడిన తరగతులకు చెందిన వారే అధికంగా ఉన్నారన్నారు.గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్మికులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని,కానీ ప్రభుత్వాలు, పాలకులు గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోకపోవడం,వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారంగా గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు రూ 18 వేల వేతనం ఇవ్వాలి, పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,పది లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో జాటోత్ మంగీలాల్,కొమురయ్య, బోళ్ళ రాములు, ఉమా, ప్రసాద్, దర్గయ్య, యాకమ్మ, సోమక్క, పార్వతమ్మ,భిక్షం చందు తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న గంట కళావతి.

**పరకాల డిసెంబర్ 17 తరంగాలు** పరకాల పట్టణంలోని తెలంగాణ ఉద్యమకారులు బిజెపి సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు తల్లి దగ్గు లక్ష్మి అనారోగ్యంతో మరణించగా మంగళవారం ఆమె అంతిమ యాత్రలో పాల్గొని దగ్గు విజేందర్రావును పరామర్శించిన పరకాల బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి. ఆమెతోపాటు పట్టణ ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు ఓడ్డపెల్లి రాణి పాల్గొన్నారు.



# మృతురాలికి నివాళులర్పించిన నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య

**జఫర్గడ్ డిసెంబర్ 17(తరంగాలు):** మండలంలోని రఘునాథపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల వెంకటమ్మ మరణించగా విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం 1000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది అలాగే కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రీను,యూత్ అధ్యక్షులు ఎడ్ల ప్రశాంత్, ఎడ్ల ఎలీష్, ఎడ్ల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు



తరంగాలు
Tharangalu Daily News Paper

## హామీలు అమలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ కు వినతిపత్రం




**కేసముద్రం, డిసెంబర్ 17, (తరంగాలు)**
భారత రాష్ట్ర సమితి మండల పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల గిరిజన రైతులపై ప్రభుత్వం పెట్టిన కేసులను బే షరతుగా ఉపసంహరించుకోవాలని కేసముద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని, రైతులందరికీ రైతుబంధు వేయాలని,సంక్షేమ పథకాలని అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్,మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,మండలాధికార ప్రతినిధి మోడం రవీందర్ గౌడ్,టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్,ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షుడు సట్ల వెంకన్న,కొండ్రెడ్డి వాణి రవీందర్ రెడ్డి, గణపారపు రమేష్, జరుపుల రాజు,గంధసిరి సోమన్న, పనికర కొమర మల్లు, బిర్రు వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్కే జానీ, బానోత్ వెంకన్న,అనుబంధ సంఘాల అధ్యక్షులు తరాల సంపత్ ,అన్నపాక ఎంకన్న ,బుర్ర కుమార్, తారా సింగ్ ,యూత్ నాయకులు శరత్ ,సాయి, విజయ్, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## కాకతి కథనభేరి గోడపత్రిక ఆవిష్కరణ





**కేసముద్రం,డిసెంబర్ 17, (తరంగాలు)**
టీఎస్ సి పిఎస్ఇయు ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో కాకతి కథనబేరి గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది.ఈనెల 22న ఆదివారం రోజున వరంగల్ ఇస్లామియా గ్రౌండ్స్ లో ఉద్యోగులతో కాకతీయ కథన బేరి సభను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సిపిఎస్ ఉద్యోగులు తాసిల్దార కార్యాలయంలో కాకతీ కథన బేరి గోడ పత్రికను సంఘం నాయకులు ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ ఈ యు జిల్లా అధ్యక్షులు నాగ ముని, ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్,శంకర్, కేసముద్రం ఆర్ఐ బాబు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా పేరం బుక్కయ్య



**కేసముద్రం, డిసెంబర్ 17, (తరంగాలు)**
తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులుగా కేసముద్రం మండలం బేరువాడ గ్రామానికి చెందిన పేరం బక్కయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పేరం వీరస్వామి, జిల్లా ఇన్చార్జ్ కట్ట పాపయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాగం మల్లయ్య,జిల్లా కోశాధికారి పల్లకొండ రవీందర్,జిల్లాసహాయ కార్యదర్శి కుంభం ప్రశాంత్,జిల్లా యూత్ అధ్యక్షులు కోట ఎల్లేష్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నిమ్మచెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన సోదా రామకృష్ణ



**పరకాల డిసెంబర్ 17 తరంగాలు:**
పరకాల పట్టణంలోని తెలంగాణ ఉద్యమకారుడు బిజెపి సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు తల్లి దగ్గు లక్ష్మి అనారోగ్యంతో మరణించగా మంగళవారం వారి పార్థివదేవాన్ని సందర్శించి. పూలమాలవేసి నివాళులర్పించిన పరకాల సోదా అనిత రామకృష్ణ ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కౌన్సిలర్స్ పోరండ్ల సంతోష్, గొర్రె స్రవంతి రాజు, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజేశ్వరరావు, బండి శ్రీధర్, బొచ్చు జెమిని, దామ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వేస్ట్ డీకంపోజర్ ద్రావణం తయారీ విదానం.

**-మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి.**



**పాలేరు ఆర్సీ.17డిసెంబర్ (తరంగాలు).**
కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో వేస్ట్ డీకంపోజర్ ద్రావణం తయారీ విధానాన్ని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి క్షేత్రస్థాయిలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్కడక్కడ వరి కొయ్యలను తగలబెట్టడం గమనించడం జరిగిందని ఈ విధంగా చేయడం వల్ల పర్యావరణ కాలుష్యం తో పాటు నేల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని సూచించారు. వేస్ట్ డీకంపోజర్ ద్రావణాన్ని వినియోగించడం వల్ల వరి కొయ్యలు ముగిరి పోయి భూమిలో కలిసి పోతాయని తద్వారా భూమి సారవంతంగా మారుతుందని, సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు. వరికొయ్యలను తగలబెట్టడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలియజేశారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా 60 కిలోలు కార్బన్ మోనాక్సైడ్ మరియు 1400 కిలోల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలో కలిసిపోతుందని తద్వారా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని తెలియజేశారు. భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలోని తేమశాతం తగ్గుతుందని తెలియజేశారు. కావున రైతులందరూ వరి పంట అవశేషాలను తగల బెట్టకుండా భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని, భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని, సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని . సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా డీకంపోజర్ల వంటివి ఉపయోగించి భూమిలో కలియదున్నాలని సూచించారు. రైతులంతా వరి కొయ్యలను తగల బెట్టకుండ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సాయిరాం, మానస మరియు రైతులు పాల్గొన్నారు...

## ఎంఆర్పిఎస్ నూతన గ్రామ కమిటీ నిర్మాణం



**పరకాల డిసెంబర్ 17 తరంగాలు:**
హనుమకొండ జిల్లా పరకాల మండలం గ్రామం కామారెడ్డి పల్లె మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన గ్రామ కమిటీ నిర్మాణం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నూతన గ్రామ కమిటీలను పునర్ నిర్మాణం చేయడంలో భాగంగా మంగళవారం పరకాల మండలంలోని కామారెడ్డి పల్లె గ్రామ ఎంఆర్పిఎస్ నూతన కమిటీని ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పరకాల మండల ఇన్చార్జి నూతన గ్రామ కమిటీని ప్రకటించడం జరిగింది. కామారెడ్డి పల్లె ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా హనుమకొండ విజయ్ కుమార్ అధికార ప్రతినిధిగా కోయిల కోకిల శ్రీకాంత్ మాదిగ,ఉపాధ్యక్షులుగా కొయ్యడ అఖిల్ మాదిగ, తిక్క రాజు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ కుమార్ మాదిగ, కార్యదర్శులుగా ఈర్ల శంకర్ మాదిగ, కనకం రాజు మాదిగ, కోశాధికారిగా బండారి రాజు మాదిగ, సలహాదారుగా బుర్ర రాజయ్య మాదిగ, పెండల చంద్రమౌళి మాదిగ, శ్రీపతి శ్రీను మాదిగ, వంగల లాల్ ప్రసాద్ మాదిగ, తిక్క బన్నీ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తిక్క శీను మాదిగ, తిక్క శ్రీధర్ మాదిగ, విష్ణు మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు, మరియు కామారెడ్డి పల్లె గ్రామ రక్త బంధువులు కుల పెద్దలు పాల్గొన్నారు.

## అంగన్వాడి మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన నడికూడ తహసిల్దార్



**నడికూడ డిసెంబర్ 17 తరంగాలు:**
నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లు ఒకటి రెండు మూడు నాలుగు సెంటర్లను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ గుండాల నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట చేసే ప్రదేశాన్ని వంట పాత్రను వంటను విద్యార్థులను గమనించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు పి సరిత, కోడెపాక సుప్రియ, బి రజిని కుమారి, ఎం లక్ష్మీ, ఆయాలు రాదా, వనజ, ముత్యాల, రమ, గర్భిణీ స్త్రీలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం

**బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సనత్.**



**పరకాల డిసెంబర్ 17 తరంగాలు:**
లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని పరకాల మండల యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ మంగళవారం డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు విడనాడాలని, రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చలో రాజభవన్ ను విజయవంతం చేయండి


**-టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి,17డిసెంబర్, తరంగాలు:**
అమెరికాలో గౌతమ్ ఆదానీ పై వచ్చిన ఆరోపణలు అలాగే మణిపూర్ లో జరిగిన అల్లర్లు ఇలాంటి అంశాలపై ఏఐసీసీ పిలుపు మేరకు చలో రాజ్ భవన్ ను విజయవంతం చేయాలని టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ పార్టీ శ్రేణులు కోరారు.టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద భారీ జన సమీకరణతో రాజభవన్ వరకు ప్రదర్శనగా చలో రాజభవన్ కార్యక్రమం నిర్వహించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎఐసిసి ఇన్చార్జ్ దీపా దాస్ మున్షి, మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నందున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకట రమేష్ గౌడ్ కోరారు.

## తండావాసులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

**అసెంబ్లీలో మాట్లాడిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట,17డిసెంబర్,తరంగాలు:**
వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట మున్సిపాలిటీ లోని తండా వాసులను అన్ని విధాలుగా ఆదుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు.మంగళవారం అసెంబ్లీలో మాట్లాడుతూ మున్సిపాలిటీ నుంచి వాసులను తొలగించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటానని నేను నా అసెంబ్లీ ఎన్నికల సమయంలో తండావాసులకు తాను మాటిచ్చానని చెప్పారు.నా వర్ధన్నపేట నియోజకవర్గ గత పది సంవత్సరాలలో అభివృద్ధికి నోచుకోలేదని ప్రభుత్వం నా నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి నాకు ఎక్కువ నిధులు కేటాయించాలని అసెంబ్లీలో స్పీకర్ ద్వారా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి,మంత్రులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు.

## అదనపు డీసీపీ సంజీవ్ కు డీసీపీగా పదోన్నతి




**వరంగల్,17 డిసెంబర్,తరంగాలు :**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఆర్మ్డ్ రిజ్వడ్ విభాగం అదనపు డీసీపీగా విధులు నిర్వహిస్తున్న పి.సంజీవ్ కు పదోన్నతిపై సైబరాబాద్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజ్వడ్ విభాగం డీసీపీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన డీసీపీ సంజీవ్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ సంజీవ్ కు అభినందనలు తెలియజేశారు.పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయని,అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించే అధికారులు విధుల్లో రాణిస్తారని పోలీస్ కమిషనర్ తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఎన్నికలలో దళితులకు ఇచ్చిన వాగ్దానాలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

**-దూర్కె మోహన్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి**




**చెన్నూరు, డిసెంబర్ 17. (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో దళితులకు ఇచ్చిన వాగ్దానం దళిత బంధు అంబేద్కర్ అభయహస్తం స్కీమును 12 లక్షలగా నిర్ణయించి ఇస్తామన్న వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి దూర్కె మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలోని చెన్నూరు ప్రెస్ క్లబ్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానం దళిత బంధు కొనసాగిస్తామని వాగ్దాన భంగానికి పాల్పడిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో దళిత బంధు పేరు మార్చి అంబేద్కర్ అభయస్తం పేరా 12 లక్షలు ఇస్తామనే వాగ్దానాన్ని నేటికి ఎక్కడా అమలుపరచలేదని తెలిపారు. వెంటనే ప్రభుత్వం అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. నేటికీ ప్రభుత్వం ఎలాంటి విధి విధానాలు ప్రకటించలేదని కనీసం అర్హుల జాబితా ఎంపికకు కూడా ప్రయత్నం చేయడం లేదని అన్నారు. ప్రభుత్వం అమలు చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన దళితులను ఏకం చేసి దళితబంధు కోసం ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలయ్యే స్కీములను పూర్తిగా రద్దు చేశారని వెంటనే యాక్షన్ ప్లాన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహితులకు ఇవ్వాల్సిన పారితోషకాన్ని మూడు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని వెంటనే ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఇండస్ట్రియల్ ద్వారా అమలయ్యే స్కీముకు గత నాలుగు సంవత్సరాలుగా సబ్సిడీ పడడం లేదని అన్నారు. దళితులకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం అమలు కావడం లేదని పేరుకే పథకాలు కొనసాగిస్తామని ఆర్భాటాలు చేస్తున్నారు తప్ప అమలుకు నోచుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో స్వాతంత్రం నుంచి 76 సంవత్సరాల దాటిన మంచిర్యాల జిల్లాలో రోజురోజుకు దళితుల మీద దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వం పోలీసులు శాఖ అధికారులు ప్రతినెల సివిల్స్ డే సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో కుల వివక్షపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని నిబంధన ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో అమలుపరచడంలో విఫలమయ్యారని, తక్షణమే గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరుతున్నామని మోహన్ పేర్కొన్నారు. అనంతరం కేవీపీఎస్ చెన్నూరు మండల కన్వీనర్ గా కనుకుంట్ల వెంకట్రాజ్, కో కన్వీనర్ గా దాసరి చందులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు జుమిడి కుమార్, దుర్గం తిరుమలరాజు, సమ్మయ్య, దొబ్బల రాజేష్, నూకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి వినతి పత్రం సమర్పణ

**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 17(తరంగాలు):**
తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలను, అణిచివేతల నుంచి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని విజ్ఞప్తి. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోంది. అన్నిటికంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారు. పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోంది. ఈ కాంగ్రెస్ సర్కార్ రాజ్యాంగ వ్యతిరేకంగా అడుగడుగునా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి రావాలని, మీరు బుద్ధి చెప్పాలని కోరుకుంటూన్నాం. స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. ఓసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయమాటలు చెప్తూ ఏదోలాగా రైతన్నల భూములను లాక్కొని ఆదానికి, తన అల్లుడికి అప్పజెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని



ప్రభుత్వానికి పది నెలలుగా విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా నిరంకుశంగా, పాషవికంగా పేద రైతన్నల పైన మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము. కొడంగల్ నియోజకవర్గం తన జాగీరుగా భావిస్తూ తన సోదరులతో పేద బడుగు బలహీన దళిత గిరిజన రైతుల పైన చేస్తున్న అరాచకాలను, అణిచివేతను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు చేసిన థర్డ్ డిగ్రీ టార్చర్ ను మీ దృష్టికి తెస్తున్నాము. అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైలులో పెట్టి, రైతన్న చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను, పోలీసుల అణిచివేతను వేధింపుల నుండి వారిని కాపాడాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాము. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని, ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగ నిర్మాత అయిన మీకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్ర వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మదర్ డెయిరీ మాజీ ఛైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బూడిద సురేందర్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, నాయకులు మిట్ట వెంకటయ్య , గడ్డం చంద్రం, బండ రామస్వామి, అరే శ్రీధర్, పాండవుల భాస్కర్, బండి వాసు, గుణగంటి బాబురావు, దావూద్, సీస నర్సింహులు, చిరంజీవి, వాసం రమేష్, క్రాంతి,ఆకుల శేఖర్, కన్నప్ప, రాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కరమే సీఐటీయు లక్ష్యం

**-కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి**
**-సీఐటీయు మండల కన్వినింగ్ కన్వీనర్ గా శారదా ఎన్నిక**

**చెన్నూర్, డిసెంబర్ 17. (తరంగాలు)**
చెన్నూరు సీఐటీయు మండలం కన్వినింగ్ కమిటీ సమావేశం మంగళవారం రోజున తాపీ మేస్త్రి సంఘం భవనంలో జరిగింది. ఈ సమావేశానికి దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి నేటి వరకు కార్మికుల సమస్యలు మాత్రం ప్రభుత్వాలు పరిష్కరం చేయలేదు. కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మిక కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను కలరాస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి. అదే విదంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలు అమలు చేయలేదు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చే దాంట్లో స్కీం వర్కర్ల పాత్ర కీలకం. కానీ స్కీం వర్కర్ల సమస్యలు నిత్యం పెరిగితున్న ప్రభుత్వం మాత్రం వేతనాలు








పెంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. అంగన్వాడీ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షలు ఆయలకు లక్ష రూపాయలు వెంటనే చెల్లించాలి. జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం, జీతంలో సగం పెన్షన్, ఉద్యోగ భద్రత హెల్త్ కార్డులు ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలి. లేకుంటే భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమం అనంతరం నూతన మండల కన్వీనర్ గా శారదా ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో బోడేంకి చందు వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి, ఉమారాణి ఐద్వా జిల్లా నాయకురాలు, ప్రవీన,విజయ, రాజేశ్వరి, సుమలత, కరీమా, గట్టక్క,తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి

**-వర్ధన్నపేటలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం**



**వర్ధన్నపేట,17డిసెంబర్,తరంగాలు:**
లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి డిమాండ్ చేశారు.మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమ కేసులు బనాయించడం కాకుండా వారిపై థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకొని వారిని విడుదల చేయాలని కోరారు.రైతులను జైల్లో నిర్బందించి,సంకెళ్లు వేసి, నియంత,అమానవీయ,అణచివేత విధానాలు అవలంభిస్తున్న ఈ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు,మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలెందర్ రెడ్డి, కౌన్సిలర్ తోటకూరి రాజమణి,నాయకులు కొండేటి శ్రీనివాస్,ఐత ఎల్లయ్య,కొండేటి సుధాకర్,అంబటి ఎల్లస్వామి,ఏరుకొండ వేణుగోపాల్ రావు,తిరుపతి సురేష్,కళింగరావు,రహీం,వసంత్ నాయక్, మరుపట్ల వంశీ,తదితరులు పాల్గొన్నారు.


# సాంఘిక సంక్షేమ హాస్టల్ ను సందర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**పరకాల డిసెంబర్ 17 తరంగాలు**
మంగళవారం రోజున పరకాల మండలం మల్లక్కపేట సాంఘిక సంక్షేమ హాస్టల్ ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం ప్రిన్సిపల్ తో మాట్లాడి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, మండల నాయకుడు హేమంత్, పరకాల పట్టణ కార్యదర్శి కోగీల సాయి తేజ, యశ్వంత్ బొచ్చు క్రాంతి పాల్గొన్నారు.

# వెంకన్న స్వామి ఆలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు

**-మాట నిలుపుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి,17డిసెంబర్, తరంగాలు :**
రాయపర్తి మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో కోరిన కోర్కెలు తీర్చు కొంగు బంగారంగా ప్రసిద్ధి గాంచిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.కొద్ది రోజుల కిందట గ్రామస్థుల కోరిక మేరకు ఫౌండేషన్ ప్రతినిధి,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్ విషయాన్ని ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి స్వామి దృష్టికి తీసుకెళ్లిన క్రమంలో ఆయన వెంటనే స్పందించారు.రెండు రోజుల్లో కెమెరాలు ఏర్పాటు చేపిస్తామన్న హామీ మేరకు వెంటనే ఏర్పాటు చేపించారు.ఈ సందర్భంగా సురేందర్ రాథోడ్ నాయక్ మాట్లాడుతూ గత కొద్ది రోజుల కిందట ఆలయ సమీపంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయని,ఆలయానికి భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేతను కోరిన వెంటనే స్పందించారన్నారు. ఆలయ భద్రతకోసం ఇప్పటి వరకు పాలకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యకపోవడం విచారకరం అన్నారు.ఆలయం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. అడిగిన వెంటనే ఏర్పాటు చేయించిన శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసుఫ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ గూబ యాకమ్మ ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## 13 వ డివిజన్ లో చీరలు పంపిణీ చేసిన భర్తపురం శార యేసుపాదం

-ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ సురేష్ జోషి



**వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 17,(తరంగాలు)**
డిసెంబర్ 25 న క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని మంగళవారం 13 వ డివిజన్ దేశాయిపేట్ లోని భర్తపురం శారా యేసుపాదం గృహంలో స్థానిక కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి ముఖ్య అతిథిగా,కల్వారి బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవ జోయెల్ కరుణాకర్ విక్టర్ విచ్చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి 50 మంది పేద వితంతువులకు చీరలు పంపిణి చేశారు.అనంతరం వీరికి భోజనాలు పెట్టారు.ఈ కార్యక్రమంలో 13 డివిజన్ కాంగ్రెస్ నాయకులు జన్ను అనిల్ కుమార్,కొత్తూరి ట్రైసన్, జాజి,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి అరాచకాల నుండి లగచర్ల రైతన్నలను కాపాడాలి...

-నడికూడ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత



**నడికూడ డిసెంబర్ 17 తరంగాలు**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల పై జరుగుతున్నా అరాచకాలను, అణిచివేతల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుండి లగచర్ల రైతన్నలను కాపాడాలని భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నడికూడ మండల కేంద్రం లో నడికూడ మండల బిఆర్ఏస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేయడం జరిగింది... ఈ సందర్భముగా దురిశెట్టి చంద్రమౌళి(చందు) మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిదర్శనం అని...రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఏస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ఆదేశాలు పాటించని ఐకెపి అధికారులు

-ప్రజా సంఘాలు రైతుల ఆధ్వర్యంలో ధర్నా



**నల్లబెల్లి,డిసెంబర్17,తరంగాలు:**
అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఆదేశాలు పాటించని నల్లబెల్లి ఐకెపి అధికారుల తీరును నిరసిస్తూ ప్రజా సంఘాలు రైతులు ఆధ్వర్యంలో మంగళవారం ఐకెపి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు బట్టు సాంబయ్య,బొట్ల నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యాలు కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేసిన కొనుగోలు కేంద్రాలలో ఐకెపి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నల్లబెల్లి ఐకేపీ అధికారులు రైతులకు బారదాన్ ఇవ్వకుండా దళారులకు అప్పగిస్తున్నారని మండిపడ్డారు.తరుగు పేరుతో క్వింటాల్ కు 7 కిలోలు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని కలెక్టర్ స్పందించి ఐకెపిలో అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అరుణ్, రాజన్న,మొగిలి, కుమారస్వామి, వెంకన్న, సమ్మయ్య, ప్రసాద్, అన్న రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ప్రాణాలు బలిగొన్న ఆన్ లైన్ బెట్టింగ్

-లక్షల్లో బెట్టింగ్ పెట్టి అప్పుల పాలైన యువకుడు
-తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య
-ఇద్దరు కొడుకులను కోల్పోయి తీవ్ర విషాదంలో కుటుంబం



**వర్ధన్నపేట,17డిసెంబర్,తరంగాలు :**
ఆన్ లైన్ బెట్టింగ్ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది.పట్టి గేమ్ ద్వారా పరిచయమైన ఓ యువకుడు ఆన్ లైన్ బెట్టింగుల జూదంలోకి దించాడు.అతగాడి మాటలు నమ్మి ఓ యాప్ ద్వారా రూ.లక్షల్లో బెట్టింగ్ పెట్టిన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలానికి చెందిన ఓ యువకుడు అప్పులపాలై మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు.సోమవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన కుటుంబంలో తీరని విషాదాన్ని మిగిలించింది.బాధిత కుటుంబం, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట మండలంలోని బండౌతపురం గ్రామానికి చెందిన మరుపట్ల సోమయ్య-యాకమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు.పెద్దకుమారుడు ఆశీర్వాదం కరోనా సమయంలో మృతిచెందగా,చిన్న కుమారుడు మరుపట్ల హనూక్ (30) గ్రామంలోని పెట్రోల్ పంపులో పనిచేస్తున్నాడు.కూలీ నాలీ చేసుకుని జీవించే ఆ కుటుంబంలో ఆన్ లైన్ బెట్టింగ్ తీరని విషాదాన్ని నింపింది.పెద్దకుమారుడు చనిపోయిన బాధలో నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తల్లిదండ్రులకు హనూక్ ఆత్మహత్య గుండెకోతనే మిగిల్చింది.కొన్ని నెలలుగా హనూక్ ఆన్ లైన్ లో ఓ యాప్ లో బెట్టింగ్ పెట్టడం ప్రారంభించాడు.పెట్టిన డబ్బుకు రెట్టింపు వస్తుండటంతో మరింత ఆశతో రూ.లక్షల్లో బెట్టింగులు పెట్టడం ప్రారంభించాడు. ఇలా సుమారు రూ.లక్షల వరకు అప్పులు కావడంతో వాటిని తీర్చలేక తీవ్ర ఒత్తిడికి గురైన హనూక్ సోమవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు.దీంతో మూడేళ్ల వ్యవధిలో ఇద్దరు కుమారులను కోల్పోయిన ఆ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

**పట్టీ గేమ్ ద్వారా పరిచయమై**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైజాగ్ కు చెందిన ఓ యువకుడికి మరుపట్ల హనూక్ పట్టీ గేమ్ ద్వారా పరిచయమైనట్లుగా మృతుని స్నేహితులు చెబుతున్నారు.హనూక్ ఖాళీ సమయాల్లో పట్టీ గేమ్ అడుతుండేవాడని,అందులో పరిచయమైన ఓ వ్యక్తితో గేమ్ ఆడేవాడని అలా పరిచయమైన ఆ వ్యక్తితో చాలా సన్నిహితంగా మాట్లాడేవాడని చెబుతున్నారు.ఈ క్రమంలోనే ఏపికి చెందిన ఆ వ్యక్తి హనూక్ ను ఆన్ లైన్ బెట్టింగ్ వైపు మళ్లించాడని, డబ్బులు చాలా సంపాదించవచ్చని చెప్పడంతో ఆశపడిన హనూక్ డబ్బులు పెట్టడం ప్రారంభించాడు.ఇలా యాప్ లోనే కాకుండ వైజాగ్ కు చెందిన వ్యక్తికి కూడా ఫోన్ పే ద్వారా డబ్బులు పంపి బెట్టింగులు పెట్టించేవాడని చెబుతున్నారు. ఇలా డబ్బులు ఎక్కువ మొత్తంలో తీసుకున్న ఏపీకి చెందిన వ్యక్తి చివరకు హనూక్ కు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడం ప్రారంభించాడని, దీంతో ఓసారి హనూక్ వైజాగ్ వెళ్లి తన డబ్బులు తనకు ఇవ్వాలని గొడవ పెట్టుకోవడంతో కొంత నగదు ఇచ్చినట్లు తెలుస్తోంది.వీరిద్దరి మధ్య లావా దేవీలతో పాటు ఇతర కారణాలు కూడా ఆత్మహత్యకు కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఆదివారం కూడా హనూక్ ఆన్ లైన్ ద్వారా వైజాగ్ కు చెందిన వ్యక్తికి రూ.|| వేలు పంపినట్లు అతడి స్నేహితులు చెబుతున్నారు. అయితే హనూక్ ఆత్మహత్య విషయం తమ దృష్టికి వచ్చిందని,ఎలాంటి రాత పూర్వక పిర్యాదు అందలేని వర్ధన్నపేట పోలీసులు చెబుతున్నారు.

# రైతుల పేర బిఆర్ఎస్ సిగ్గు మాలిన రాజకీయాలు

-రైతుల పేరెత్తే అర్హత బిఆర్ఎస్‌కు లేదు
-రాష్ట్రంలో రైతులను నిండా ముంచిన బిఆర్ఎస్ ప్రభుత్వం
-అరెస్ట్లకు భయపడి రైతు రాగం పాడుతున్న బిఆర్ఎస్ నేతలు
-మీ కపట ప్రేమ,రాజకీయ డ్రామాలకు కాలం చెల్లింది
-యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



**వర్ధన్నపేట,17డిసెంబర్,తరంగాలు:**
రాష్ట్రంలో రైతులను నిలువునా ముంచిన బిఆర్ఎస్ పెద్దలు నేడు రైతులపై మొసలి కన్నీరు కార్చుతుండడం సిగ్గు చేటని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు.లగచర్ల ఘటనలో రైతుల అరెస్ట్లపై బిఆర్ఎస్ నేడు చేపట్టిన నిరసన కార్యక్రమంపై యాకాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నమ్మి అధికారం ఇచ్చిన ప్రజలను గత పదేళ్లలో కోలుకోలేని దెబ్బ తీసి ఏమి తెలియని ఆమాయకులమంటూ బిఆర్ఎస్ నేతలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.నాటి సీఎం కేసిఆర్ ఫాం హౌజ్ కోసం సుమారు 14 గ్రామాలను ఎలాంటి న్యాయం చేయకుండా వేలాది మంది కుటుంబాలను రోడ్డున పడేసిన బిఆర్ఎస్ కు రైతుల గురించి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. ధరణి పేరుతో రాష్ట్రంలో లక్షలాది మంది బడుగు, బలహీన వర్గాల రైతులకు భూములను లాక్కుని వారి జీవితాలు చిద్రం చేసిన బిఆర్ఎస్ ఏ మొహం పెట్టుకుని రైతులు గురించి మాట్లాడుతున్నారని అన్నారు.బిఆర్ఎస్ రాష్ట్రంలో రైతుల నుండి వేలాది ఎకరాల భూములు బలవంతంగా లాక్కుని వారికి ఏ ఆధారం లేకుండా చేసిన బిఆర్ఎస్ ప్రజాక్షేత్రంలో వారు పలు అభివృద్ధి కార్యక్రమాలు,రిజర్వాయర్ల పేర భూములు లాక్కున్న గ్రామాల్లో పర్యటించగలరా..? అని ప్రశ్నించారు.లగచర్ల... లగచర్ల అని మొత్తుకుంటున్న బిఆర్ఎస్ నేతలు ఇప్పటి వరకు ప్రభుత్వం అక్కడ ఏ రైతు నుండి బలవంతంగా భూములు లాక్కున్నట్లు నిరూపించగలరా..? అని డిమాండ్ చేశారు.కేవలం బిఆర్ఎస్ నేతలు గత ప్రభుత్వంలో చేసిన అక్రమాలపై ప్రజా ప్రభుత్వం దృష్టి సారించి దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఎక్కడ వారి అక్రమాలను ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బహిర్గతం చేసి రాజకీయంగా బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తారనే భయంతోనే కొత్త కుట్రలకు బిఆర్ఎస్ నేతలు దిగుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అక్రమాల వలన త్వరలో జైలుకు వెళ్తున్నారని తెలిసి మరోసారి రాష్ట్రంలో రాజకీయ కుట్రలకు తెరతీసి రాజకీయ లబ్ది పొందే కుటట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఎన్ని కుట్రలు బిఆర్ఎస్ చేసినా మరోసారి ప్రజలు బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మే పరిస్థితి లేదనే విషయాన్ని గుర్తించాలని హితువు పలికారు.ఈ విషయం తెలిసినా బిఆర్ఎస్ అధినేత కేసిఆరే ప్రజాక్షేత్రంలోకి రాకుండా ఫాం హౌజ్‌కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు.త్వరలొనే కేసిఆర్ చెంతకు హరీష్‌రావు,కేటీఆర్,కల్వకుంట్ల కవిత సహా కీలక నేతలకు రాజకీయ సన్యాసం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగానే ఉన్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో బిఆర్ఎస్ పూర్తిగా భూస్థాపితం కావడం ఖాయమని జోస్యం చెప్పారు.

# అనుమతిని ఇచ్చి అడ్డుకోవడం అన్యాయం




**తొర్రూర్ డిసెంబర్ 17 తరంగాలు...**
రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నేడు డిసెంబర్ 17న చలో హైదరాబాద్ కు అనుమతినిచ్చి అర్ధరాత్రి నుండి సంఘ నాయకులను కార్మికులను అక్రమంగా పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం ఏమిటని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. అక్రమ అరెస్టులకు నిరసనగా నేడు తోరూరులోని గాంధీ విగ్రహం ఎదురుగా రాస్తారోకోను నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ 250 మందితో ఇంద్ర పార్క్ వద్ద ధర్నా నిర్వహించుకోవచ్చునని అనుమతినిచ్చి ప్రభుత్వం తనతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వందలాది మందిని అదుపులోకి తీసుకోవటం తాను ఇచ్చిన పర్మిషన్ నే ఉల్లంఘించడమేనని విమర్శించారు. జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని,జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. గ్రామ సీమలలో ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ కరెంటును పారిశుధ్య ని అందిస్తూ కొవ్వొత్తిలా కరిగిపోతున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన పోనుకోకపోతే డిసెంబర్ 20 తర్వాత నిరవధిక సమ్మెలోకి పోక తప్పదని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడిన బీకు మండల అధ్యక్షులు గుండాల సోమ నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోజు బుచ్చిలింగం సహాయ కార్యదర్శి తండలింగమూర్తి బందు రాము మండల కార్యవర్గ సభ్యులు వేణు వెంకన్న, గౌస్, ప్రభాకర్ సత్తయ్య, వెంకటమ్మ లక్ష్మి చిలకమ్మ తదితరులు ఈ రాస్తారోకోలో పాల్గొన్నారు. గత అర్ధరాత్రి 10 గంటలకు కొత్తపల్లి రవి,గుండాల సోమ నరసయ్య, తండలింగమూర్తి తదితరులను మరో నేటి ఉదయం మరో 18 మందిని అదుపులోకి తీసుకొని 10:30కి వదిలిపెట్టారు అని తెలిపారు.

# రైతులకు సంకెళ్లు వేసిన నియంత పాలనకు చరమగీతం పాడాలి

**-లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి**






**రాయపర్తి,17డిసెంబర్,తరంగాలు:** రైతులకు సంకెళ్లు వేసిన నియంత పాలనకు చరమగీతం పాడాలని రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,కొలన్ పల్లి పాక్స్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు అన్నారు.మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించి,అనంతరం రాయపర్తి చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల పై జరుగుతున్న అరాచకాలను,అణిచివేతల నుంచి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు.లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి,వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి,రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలను ఖండిస్తున్నామన్నారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్,మండల పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశినాథం, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, చిన్నాల ఉప్పలయ్య, పోగులకొండ వేణు,అశ్రఫ్ పాషా, చందు రామ్,సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, ఎనగందుల యాదగిరి, ఐత రవి,బాలు నాయక్,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు

**-పాలేరు నియోజకవర్గస్థాయి కొడంగల్ నియోజకవర్గం లగచర్ల రైతులకు సంఘీభావ నిరసన కార్యక్రమం.**

**-రూరల్ మండలం తల్లంపాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలదండలతో సత్కరించుకొని శ్వేత పత్రం అందించి.నిరసన తెలియజేయడం జరిగినది.**



**పాలేరు ఆర్సీ 17డిసెంబర్ (తరంగాలు).** ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ గౌరవ శ్రీ తాత మధుసూదన్. గౌరవ పాలేరు మాజీ శాసనసభ్యులు శ్రీ కందాల ఉపేందర్ రెడ్డి ఆదేశాలతో మేరకు పాలేరు నియోజకవర్గస్థాయి కొడంగల్ నియోజకవర్గం లగచర్ల రైతులకు సంఘీభావ నిరసన కార్యక్రమం రూరల్ మండలం తల్లంపాడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలదండలతో సత్కరించుకొని శ్వేత పత్రం అందించి నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగినది. రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గం రైతులను బీసీ ఎస్సీ ఎస్టీ రైతులను జైల్లో అక్రమ కేసులు పెట్టి జైల్లో వేసిన రైతులను వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారిని విడుదల చేయాలని,గుండెపోటుతో ఉన్న రైతును కావాలని రైతుకు బేడీలు సంఖ్యలు వేసి వీర్యా నాయక్ నుజైలు పంపించిన వీర్య నాయక్ మరియు ఇంకా కొంత మంది రైతులను,కొడంగల్ మాజీ శాసనసభ్యులు గౌరవ పట్నం నరేందర్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టి రైతులకు అండగా ఉంటున్న పట్నం నరేందర్ రెడ్డి ని కూడా జైల్లో పెట్టిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన్నీ వ్యతిరేకిస్తూ మంగళవారం పాలేరు నియోజకవర్గం స్థాయిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు వారికి రాతపూర్వకంగా రాసి విన్నవించుకోవడం నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగినది .అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించి నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న ,నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నాం బ్రహ్మయ్య, కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య. తల్లంపాడు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అడ్వకేట్ ఆనంద్ .డిసిసిబి ఖమ్మం జిల్లా మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్. రూరల్ మాజీ జెడ్పిటిసి ఎడవల్లి వర ప్రసాద్. ఏదులాపురం పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్. బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు బోడా మంచానాయక్.మల్లీడు వేంకటేశ్వర్లు,ఎస్.కే చందు. పోలేపొంగు వెంకటేశ్వర్లు, మరికంటి రేణు, బాబు. ఎస్.కె అసిఫాశా. మల్లిడి వెంకన్న. మట్ట వెంకటేశ్వర్లు బాజీ మారెమ్మ గుడి తల్లి చైర్మన్. రూరల్ మాజీ వైస్ ఎంపీపీ దర్గయ్య. కృష్ణారావు. సతీష్. సుడా డైరెక్టర్ సంజీవరెడ్డి. వెంకటేశ్వర్లు .కొండపల్లి మాజీ సర్పంచ్. ఇంకా మరి కొందరు నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొని నిరసన కార్యక్రమం తెలియజేసినారు..

# పద్మశాలి సంఘం రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా డాక్టర్ మేడారపు సుధాకర్





**కేయూ,17డిసెంబర్,తరంగాలు :** పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా డాక్టర్ మేడారపు సుధాకర్ నియమితులయ్యారు. మంగళవారం సికింద్రాబాద్ హరిహర కళాభవన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కాకతీయ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ మేడారపు సుధాకర్ ను రాష్ట్ర టీఆర్వీఎస్ విద్యార్థి విభాగ అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ నియమించారు. తదనంతరం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్, వికారాబాద్ జిల్లా స్పెషల్ మెజిస్ట్రేట్ నామాల అశోక్,అఖిల భారత పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఈగ మల్లేషం,నిమ్స్ లైజనింగ్ ఆఫీసర్ మార్త రమేష్ లు డాక్టర్ మేడారపు సుధాకర్ తో ప్రమాణాస్వీకారం చేయించారు. తదనంతరం డాక్టర్ మేడారపు సుధాకర్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా తెలంగాణ ఉద్యమంతో పాటు అనేక విద్యార్థి ఉద్యమాలు, కుల సంఘ ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించడాన్ని గుర్తించి టీఆర్వీఎస్ విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారని,వెనుక బడిన పద్మశాలి,చేనేత కుటుంబాలకు చెందిన విద్యార్థులను సమీకరించి వారికి అందాల్సిన ఫలాల కోసం ఉద్యమిస్తూ,రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ సూచన మేరకు ముందుకెళ్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతులతో ఏర్పడ్డ ఏకైక సంఘంలో కీలక భాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.తన నియామకానికి సహకరించిన అసోసియేట్ అధ్యక్షులు దుస్స శివశంకర్, టీఆర్వీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బాలరాజు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్, హనుమకొండ టీఆర్వీఎస్ అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నాయకులు బిల్లా యాదగిరి, పాసిగంటి రాజేంద్రప్రసాద్ కాకతీయ యూనివర్సిటీ టీఆర్వీఎస్ నాయకులు గోనె వంశీ, సాయిరాం, సాయి వికాస్ పాల్గొన్నారు

# గూడు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

**-ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు**



**పరకాల,17డిసెంబర్,తరంగాలు:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఇందిరమ్మ కమిటీ సభ్యులు క్రాంతిజ్యోతి రజిని రుద్రమ,ఎండీ పాషా,వార్డు అధికారి శ్యామ్ అన్నారు.మంగళవారం పరకాల పట్టణంలోని ఐదవ వార్డులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వార్డు అధికారితో కలిసి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పంపిణీలో భాగంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం ప్రభుత్వం ఐదు లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికలలో భాగంగా నిరుపేదల పక్క ఇల్లు,ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి దశలవారీగా మొదట ఇంటి స్థలం ఉన్న వాళ్ళందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టి,బీసీల అందరికీ 5 లక్షలు,ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు 6 లక్షల రూపాయలు ఇస్తుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతుల కోసం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు.మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం 500 కే గ్యాస్ సిలిండర్,వడ్డీ లేని రుణాల మంజూరు వంటి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి మహిళలను కోటీశ్వరులుగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప ఆశయంతో ముందుకు వెళ్తున్నారన్నారు.ఎవరు అధైర్య పడొద్దని,ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహలకు పోకుండా ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజేష్,శ్రీకాంత్, సాయి ముఖేష్,బొజ్జ రాధిక వార్డు సభ్యులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు రిజర్వాయర్లో మహిళా మృతదేహం లభ్యం..

**పాలేరు ఆర్సీ.17డిసెంబర్ (తరంగాలు).** కూసుమంచి మండలంలోని పాలేరు రిజర్వాయర్ లో.మంగళవారం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. పాలేరు గ్రామానికి చెందిన మత్స్యకారుడు బత్తుల ఉప్పయ్య, పాలేరు జలాశయంలో ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహం నాయకన్ గూడెం సమీపంలో కనిపించినట్లు స్థానిక పంచాయతీ కార్యదర్శి మంచాల దామోదర్?కు సమాచారం ఇవ్వగా జలాశయం వద్దకు వెళ్లి చూడగా గుర్తు పట్టలేని స్థితిలో మృతదేహం ఉంది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. బత్తుల ఉప్పయ్య తోటి మత్స్యకారుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. నాయకన్ గూడెం పంచాయతీ సెక్రటరీ దామోదర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలి

**-ఆర్ఎంపి,పీఎంపీలపై దాడికి నిరసనగా మహా గర్జన**



**నల్లబెల్లి,డిసెంబర్17,తరంగాలు:** గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తూ ప్రజాసేవకు అంకితమైన గ్రామీణ వైద్యులు ఆర్ఎంపి,పిఎంపి లపై దాడులు కొనసాగిస్తున్న ఎన్ఎంసి, టీజీఎంసీలకు నిరసనగా ఈనెల 19 గురువారం రాష్ట్ర రాజధాని హైదరాబాదు ఇందిరా పార్కులో చలో హైదరాబాద్ మహా గర్జన కార్యక్రమాన్ని ఆర్ఎంపి,పిఎంపి కుటుంబ సభ్యులు విజయవంతం చేయాలని ఆ సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు తాడబోయిన స్వామినాథన్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో మంగళవారం ఆర్ఎంపి,పిఎంపి సంఘం మండల అధ్యక్షుడు ఊట్కూరు చక్రపాణి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వామినాథన్ మాట్లాడుతూ వందల సంవత్సరాల కాలం నుండి గ్రామీణ ప్రాంతాలలో ప్రథమ చికిత్స పేరుతో వైద్యాన్ని నిర్వహించి ప్రజల ప్రాణాలు కాపాడుతున్న ఆర్ఎంపి,పిఎంపి వైద్యులపై ఇటీవల ఎన్ఎంసి అధికారుల ఆదేశాల మేరకు టీజీఎంసి అధికారులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి దాడులు నిలిపివేయడంతో పాటు ఆర్ఎంపి,పిఎంపి వైద్యుల సేవలను గుర్తించి ప్రభుత్వం ద్వారా వైద్య సేవలు అందించే విధంగా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జంగిల్ రాజు,కోశాధికారి శుభానుద్దీన్,డివిజన్ కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**-బీజేపీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి**



**వర్దన్నపేట,17డిసెంబర్,తరంగాలు :** స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మంగళవారం భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బీజేపీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండలంలోని రామవరం,దివిటిపల్లి గ్రామాలలోని బూత్ కమిటీలను ఎన్నుకున్నారు.గ్రామాల్లో బూత్ స్థాయి కమిటీల ఎన్నికలను బీజేపీ జిల్లా నాయకులు నాంపల్లి యాకయ్య పరిశీలించారు. వర్ధన్నపేట మండలంలోని రామవరం,దివిటిపల్లి గ్రామంలో బూతు స్థాయి కమిటీలు 203 బూత్ అధ్యక్షుడు కూనూరు ఎల్లస్వామి,204 బూత్ అధ్యక్షుడు కాలువ రాజు,224 బూత్ అధ్యక్షులుగా ఆకోజు సాంబయ్య లను ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కర్క సోమిరెడ్డి,నాళ్లం సాయిలు,కర్ర వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వేడుకలా జరిగిన పాదోన్నతి సంబరాలు .







**-ఘనంగా ఆహ్వానించిన ఎస్పీ మరియు అధికారులు**

**-ఎస్పీ గా పాదోన్నతి పొందిన అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ని ఘనంగా ఆహ్వానం పలికిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ జిల్లా పోలీస్ అధికారులు.**

**మహబూబాబాద్ డిసెంబర్ 17 తరంగాలు** మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ గా జనవరి 2వ తేదీ ,2022 లో విధులలో చేరి రెండు సంవత్సరాలు జిల్లా లో సేవలు అందించినారు. ఇప్పుడు ఎస్పీ గా పదోన్నతి పొందినందుకు ఎంతో ఆనందంగా ఉంది అని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయనను జిల్లా పోలీస్ కార్యాలయం గేట్ వద్ద నుండి ఎస్పీ ఛాంబర్ వరకు బ్యాండ్ మేళలతో ఊరేగింపు గా ఘనంగా ఆహ్వానం పలికారు.అనంతరం. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ని మరియు జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ని మర్యాదపూర్వకముగా కలవడం జరిగింది.ఈ నెల 31 వ తేదీన రిటైర్మెంట్ ఉండగా ఎస్పీ గా పాదోన్నది పొందినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఎస్పీ జోగుల చెన్నయ్య ఆనందం వ్యక్తం చేసారు.తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఐపీఎస్ కి మరియు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**-ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కుల పంపిణీ**

**-తిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కుల పంపిణీ**

**-చెక్కులను అందచేసిన క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి**

**పాలేరు ఆర్సీ.17డిసెంబర్ (తరంగాలు).** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి లబ్ధిదారులకు అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కులను పంపిణీ చేశారు. మొత్తంగా 89మంది లబ్దిదారులకు రూ. 29,32,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ మంగీలాల్ , ఒకటవ డివిజన్ కార్పొరేటర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శ




**దేవరుప్పుల,17డిసెంబర్,తరంగాలు :** దేవురుప్పుల మండలంలో పలు మృతుల కుటుంబాలను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి పరామర్శించారు.ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మంగళవారం వ్యక్తిగతంగా పరామర్శించి,వారి బాధను పంచుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వే చేపట్టిన అధికారులు

**-హర్షం వ్యక్తం చేసిన వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ**



**వర్ధన్నపేట,17డిసెంబర్, తరంగాలు :** ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం వర్ధన్నపేట మండలంలో అధికారులు ఇంటింటి సర్వే చేపట్టడంతో వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వర్దన్నపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ అమల్లో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి మంజూరు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు ఇంటింటి సర్వేలు అధికారులు నిర్వహిస్తున్నారని అన్నారు.వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సారధ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని గ్రామాల్లోకి వచ్చే సర్వే అధికారులకు సహకరించి దరఖాస్తుదారులందరూ అధికారుల వద్ద ఉన్న యాప్ లో వారి వివరాలను నమోదు చేయించుకోవాని కోరారు.రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని వర్ధన్నపేట మండల పక్షాన తెలియజేస్తున్నానని అన్నారు.అదేవిదంగా సర్వే అధికారులు ఇంటింటి సర్వేలో పారదర్శకంగా సర్వే నిర్వహించి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్వే అధికారులతో పాల్గొనాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం పాల్గొన్నారు.

## లగచర్ల రైతులపై ప్రభుత్వ నిర్బంధాన్నికి నిరసన





**-మా భూములు మాకే ఉండాలని, ఎవరికి ఇచ్చేదే లేదు**

**-దళిత, గిరిజనులు, బహుజనులపై, జరుగుతున్న అరాచకాలు**

**-మహిళలని, కూడా చూడకుండా అర్ధరాత్రి అక్రమ అరెస్టు**

**పరకాల డిసెంబర్ 17 తరంగాలు:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు. లగచర్ల లోని దళిత గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి జైల్లో నిర్బంధించిన రైతులను బేషరతుగా విడుదల చేయాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్లలోని విలువైన, దళిత గిరిజనుల వ్యవసాయ యోగ్యానికి అనుకూలమైన భూమిని, దురంకారంతో, దురుబుద్ధితో , స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, లాక్కోవాలని చూసిన, ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎదురు నిలబడి, నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తితో, మా భూములు మాకే ఉండాలని, ఎవరికి ఇచ్చేదే లేదని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా నిరసన పోరాటం, తెలిపిన లగచర్ల రైతులపై ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ, నేడు భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, చేస్తూన్నాం, తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజనులు, బహుజనులపై, జరుగుతున్న అరాచకాలు బెదిరింపులు, మహిళలని, కూడా చూడకుండా అర్ధరాత్రి అక్రమ అరెస్టులు, థర్డ్ డిగ్రీ లాంటి, అన్నం పెట్టే రైతన్నలకు అనారోగ్యం ఉందంటే చేతులకు సంకెళ్లు వేసి నిర్బంధంగా హాస్పిటల్ కి తీసుకువచ్చే దుస్థితి కి, దృశ్చర్యలకు, పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, మేధావులు, భారత రాజ్యాంగాన్ని అనుసరించే, ప్రతి ఒక్కరు ముక్త కంఠంతో, ఖండించాలని, తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రదినిధులు మాజీ ప్రజా ప్రదినిధులు మండలం నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార ప్రతినిధిగా ప్రమాణ స్వీకారం చేసిన కందగట్ల నరహరి



**తరంగాలు/సంగెం**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సికింద్రాబాద్ లోని హరిహర భవన్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నామాల అశోక్ మెజిస్ట్రేట్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వాకాటి రాజ్ కుమార్ ని కార్యవర్గమును ప్రమాణ స్వీకారం చేయించినారు. ఈ సందర్భంగా కందగట్ల నరహరి మాట్లాడుతూ పద్మశాలి సమాజ అభివృద్ధికి చిత్త శుద్దితో,పూర్తి సామర్థ్యంతో నా విధులు మరియు భాధ్యతలను నిర్వహిస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో నామాల అశోక్ మెజిస్ట్రేట్, వాకాటి రాజుకుమార్, ఈగ మల్లేశం మాజీ అఖిల భారత పద్మశాలి అధ్యక్షులు, బాల్నే శరత్ బాబు వరంగల్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు కొంతం వేణుగోపాల్, అనుమాండ్ల జనార్ధన్ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శులు, బిట్ల రామకృష్ణ,బూర ప్రకాష్ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సెమి క్రిస్మస్ వేడుకలు

**-భైరపాక శ్రీనివాస్**




**తరంగాలు ప్రతినిధి డిసెంబర్ 17**

వైద్య విధాన పరిషత్ రాష్ట్ర జేఏసీ కోర్ కమిటీ మెంబర్ భైరపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిగాయి.సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్. సతీష్ డాక్టర్ హనుమంతరావు సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు మెర్సి రాణి,స్వాతి,రాణి,ప్రేమ తత్వం గురించి ఇతరులకు సహాయం చేసే విషయం ప్రేమ దయ క్షమించే గుణం కలిగి ఉండాలని పలువురు మాట్లాడారు.

## ఆకారణంగా ఉద్యోగంలో నుంచి తొలగించారని మనస్థాపం చెంది వ్యక్తి మృతి.



**పాలేరు ఆర్సీ**
**17డిసెంబర్ (తరంగాలు)**




అకారణంగా ఉద్యోగం నుంచి తొలగించారనే కారణంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటన కూసుమంచి మండలంలో ఆలస్యంగా చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కూసుమంచి మండల కేంద్రానికి చెందిన షేక్ నాగుల్ మీరా (40) కూసుమంచి మండల కేంద్రంలోని ఇందిరా ఇండెన్ గ్యాస్ ఏజెన్సీలో గత 12 ఏండ్లుగా డెలివరీ బాయ్ గా ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.ఈ క్రమంలో ఇండెన్ గ్యాస్ యాజమాన్యం సిబ్బంది చెప్పుడు మాటలతో తనని అకారణంగా,అన్యాయంగా ఉద్యోగం నుండి తొలగించారనే మనస్థాపంతో ఎవరు లేని సమయంలో కార్యాలయ ఆవరణ సమీప ప్రాంతంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డట్టు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఫస్ట్ టైమ్ అసెంబ్లీలో మాట్లాడిన ఆదినారాయణ.. ప్రభుత్వం దృష్టికి కీలక సమస్యలు ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ నాగుల్ మీరా శనివారం మృతి చెందాడు. మృతునికి ఇద్దరు పిల్లలు భార్య ఉన్నారు. ఈ విషయంపై యాజమాన్యానికి అనేక సార్లు ఫోన్ చేస్తున్న స్పందించకపోవడంతో,మీరా మృతికి ఇండెన్ గ్యాస్ యాజమాన్యమే కారణమని తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులు ఇండియన్ గ్యాస్ కార్యాలయానికి తాళాలు వేసి తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో కూసుమంచి మండలంలోని 41 గ్రామ పంచాయితీల గ్యాస్ వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# పి.డి.ఎస్.యు. నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

**కేయూ,17డిసెంబర్,తరంగాలు :**




విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని,విద్యా రంగానికి పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని,విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న పి.డి.ఎస్. యు రాష్ట్ర నాయకులను, విద్యార్థులను హైదరాబాద్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకురాలు కావ్య,కాకతీయ యూనివర్సిటీ నాయకురాలు పి.అనూష లు కోరారు.మంగళవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పి.డి.ఎస్.యు. చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కావ్య,అనూషలు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరినందుకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్టులకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజుల నుండి పి.డి.ఎస్.యు. విద్యార్థి సంఘ నాయకులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేస్తూ,పోలీస్ స్టేషన్లలో నిర్బంధిస్తు, అప్రజాస్వామికంగా, నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అరెస్టు చేసిన పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, సహాయ కార్యదర్శి కాంపాటి పృథ్వి, ఎస్.అనిల్, నరేందర్, భాస్కర్,సాయి,సురేష్, వి.వెంకటేష్,రాకేష్ లతో పాటు అరెస్టు చేసిన మరో 100 మందిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నాయకులు సాధన,పూజిత, స్వాతి,అఖిల,జ్యోతి,రమేష్, సంజయ్, నవుంత్,బాలు,కళ్యాణ్,అశ్విన్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దర్గ్య నాయక్ పాత్ర అపారమైనది పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి,17డిసెంబర్,తరంగలు :**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులలో ఒకరిగా ప్రసిద్ధి చెందిన జాటోత్ దర్గ్య నాయక్ మృతి పట్ల తీవ్ర విషాదం వ్యక్తమవుతోంది.ఈ విషయం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి అసెంబ్లీ సమావేశాలు ముగించుకుని స్వయంగా దర్గ్య నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దర్గ్య నాయక్ పాత్ర అపారమైనదని, రైతుల హక్కుల కోసం,వర్గ విపక్షాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరులలో ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు.వారి ధైర్యం, త్యాగం,పట్టుదల నేటి తరానికి స్ఫూర్తిదాయకమని దర్గ్య నాయక్ జీవించిన విధానాన్ని,తాను గడిపిన ప్రతి క్షణాన్ని ప్రజాసేవకు అంకితం చేశారని గుర్తు చేశారు.ఆయన లాంటి వ్యక్తుల నుంచి స్ఫూర్తి పొందాలని,వారి ఆశయాలను కొనసాగించాలని మనమందరం కృతనిశ్చయంతో ముందుకు సాగాలని అన్నారు.అంతేకాకుండా దర్గ్య నాయక్ కుటుంబ సభ్యులను ఓదార్చుతూ వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.స్థానిక ప్రజలు,వివిధ సంఘాల ప్రతినిధులు,ఈ కార్యక్రమంలో పాల్గొని దర్గ్య నాయక్ కు నివాళులు అర్పించారు.

# నిజాయితీ నిందలపాలౌతున్నా గౌరవం ఆకాశాన్ని అంటుతుంది.

**-ఆచార్య శ్రీనివాసరావు నిజాయితీకి దక్కుతున్న గౌరవాలు.. అవమానాలు..**
**-గూగుల్ పరిశోధక వేదికగా అవార్డు రావడం గర్వకారణం.**
**-ఆచార్య శ్రీనివాస్ రావు నిజాయితీని శంకించే మనిషి పుట్టలేదు.**
**-అవార్డుతో బాధ్యత పెంచుకున్నారు.**
**-100 వికలాంగునికి గౌరవంలేకున్నా అవార్డును చూసి అవాక్కవుతున్నారు.**

**హన్మకొండ ప్రతినిధి (తరంగాలు)**



అవకాశం దక్కితే బోలెడు ఆస్తులు సంపాదించుకోవాలనుకునే ప్రబుద్ధులు కలిగిన నేటి దినాలలో సమాజంలో గౌరవ మర్యాదలు దక్కాలంటే అవమానా లను భరిస్తూ నిజాయితీగా ఎదగాలని పలువురు ఆకాంక్షిస్తూ ఉంటారు అలాంటిది ఒక 100శాతం వికలాంగుడు గౌరవించబడితే ఎంతటి ఘనకీర్తి వరిస్తుందో ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి ఆచార్య పెదమళ్ళ శ్రీనివాసరావును వరించిన అరుదై న అవార్డు గౌరవం వెల్లడిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలో అధికార పదవులు నిర్వహించి ఒక్కపైసా అవినీతికి పాల్పడని అధికారిగా తేలినందుకుగాను మదర్ తెరిసా అవార్డుతో గౌరవం దక్కడం ప్రప్రదంతో పాటు ప్రథమం. వివరాల్లోనికి వెళితే కాకతీయ యూనివర్సిటీ ప్రభుత్వ పాలన శాస్ర విభాగం పెద్దమళ్ళ శ్రీనివాస్ రావుకు గురుబ్రహ్మ రాష్ట్రస్థాయి పురస్కారంను సెయింట్ మదర్ తెరిసా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్ ప్రకటించడం జరిగింది.ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాస్ రావుకు కాకతీయ యూనివర్సిటీలో గత 16 సంవత్సరాలుగా నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ మరోవైపు వికలాంగుల హక్కులు సాధికారత కొరకు పాటుపడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా నివ్యాం గుల సంక్షేమం ఏర్పాటు చేయడం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మెప్పించే విధంగా తన వంతు బాధ్యత, కర్తవ్యం నిర్వహిస్తున్నారు.యూనివర్సిటీ దివ్యాంగులు డైరెక్టర్,డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్ జాయింట్ డైరెక్టర్ యూనివర్సిటీ కాలేజీ వైస్ ప్రిన్సిపల్, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ,యూనివర్సిటీ హాస్టల్ డైరెక్టర్,ప్రభుత్వ పాలన హెచ్ఐర్ఎం విభాగాలకు హెడ్గా బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్గా గతంలో పనిచేసారు ప్రస్తుతం కొనసాగు తున్నారు.శ్రీనివాసరావు 100 శాతం దివ్యాంగుడు. క్యాంపస్ లోనే ఎంఏ,ఎల్ఎల్.బి, పిహెచ్డి పరిశోధన ఆంధ్ర ప్రదేశ్ లో వికలాంగుల సంక్షేమ పథకాల పనితీరుపై 2006లో పూర్తి చేసినారు. అట్లనే ఐసిఎస్ఎస్ఆర్ న్యూఢిల్లీ మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల విద్య ఉపాధి మీద పరిశోధన 2018లో పూర్తి చేశారు. శ్రీనివాస రావు వద్ద తొమ్మిది మంది పరిశోధనలో డాక్టరేట్లు పొందారు. ప్రస్తుతం ఇంకా పదిమంది పరిశోధన స్కాలర్స్ ఉన్నారు. 1996 నుండి తెలంగాణ ఉద్యమంలో మరొకవైపు వికలాంగుల సమస్యల పరిష్కారంలో కొరకు అనేక ఉద్యమాలు నడిపి తనకంటూ ప్రత్యేక ముద్రకలిగి ఉన్నాడు. ప్రొఫెసర్ శ్రీనివాసరావు స్వస్థలం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ఈ సందర్భంగా పలు విద్యార్థులు రీసెర్చ్ స్కాలర్స్, డాక్టరేట్స్ ఉద్యోగులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణలో లాఠీరాజ్యం,లూటీ రాజ్యం నడుస్తుంది

-లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి
-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం
-నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**నల్లబెల్లి,డిసెంబర్17,తరంగాలు:** తెలంగాణ రాష్ట్రంలో అరాచక,దుర్మార్గ,నికృష్టమైన ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుమేరకు నల్లబెల్లి మండలం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోత్ సారంగపాణి మాట్లాడుతూ చెయ్యని తప్పునకు, కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు, తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన,దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన నికృష్టపు ప్రభుత్వం రేవంత్‌రెడ్డిదని దుయ్యబట్టారు.తమ భూములు ఇవ్వబోమంటే వారిపై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి,వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోటి లింగచారి,పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళి,తాజా మాజి ఎంపీపీ సునీత ప్రవీణ్,వైస్ ఎంపీపీ శ్రీలత శ్రీనివాస్,యువ నాయకులు రవి చిన్న,ఎంపీటీసీలు,క్లస్టర్ ఇంచార్జ్,మాజీ సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు, పలు విభాగాల నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల ఘటన బాధిత రైతులను వెంటనే విడుదల చేయాలి





**అందోల్,17డిసెంబర్,తరంగాలు:** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు అందోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలు, అణిచివేతల నుండి లగచర్ల రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న దౌర్జన్యం నుండి రైతులను ఆదుకోవాలని రైతులపై పెట్టిన పోలీసు కేసులనుండి విముక్తి చేయాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డి.బి నాగభూషణం,బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం ,అల్మాయిపేట మొగులయ్యలు మాట్లాడుతూ లగచర్ల ఘటన బాధితులను రైతులను వెంటనే విడుదల చేయాలని వారిపై పెట్టిన అక్రమ కేసులు కొట్టివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఖాజాపాషా,పెండ గోపాల్, దాసరి దుర్గేశ్, పోచయ్య,ప్రశాంత్ కుమార్,ఎండీ. రఫిక్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా డాక్టర్ మేడారపు సుధాకర్



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 17 (తరంగాలు)** హరిహర కళాభవన్ సికింద్రాబాద్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టి ఆర్ ఎస్ పి రీ.నెం. 98/2023) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కాకతీయ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ మేడారపు సుధాకర్ ను టి ఆర్ ఎస్ పి రాష్ట్ర విద్యార్థి విభాగ అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ నియమించారు, తదనంతరం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్, వికారాబాద్ జిల్లా స్పెషల్ మెజిస్ట్రేట్ నామాల అశోక్,అఖిల భారత పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఈగ మల్లేషం, నిమ్స్ లైజనింగ్ ఆఫీసర్ మార్త రమేష్ లు డాక్టర్ మేడారపు సుధాకర్ తో ప్రమాణాస్వీకారం చేయించారు.తదనంతరం డాక్టర్ మేడారపు సుధాకర్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా తెలంగాణ ఉద్యమంతో పాటు అనేక విద్యార్థి ఉద్యమాలు,కుల సంఘ ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించడాన్ని గుర్తించి టి ఆర్ ఎస్ పి విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారని, వెనుక బడిన పద్మశాలి,చేనేత కుటుంబాలకు చెందిన విద్యార్థులను సమీకరించి వారికి అందాల్సిన ఫలాల కోసం ఉద్యమిస్తూ,రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ సూచన మేరకు ముందుకెళ్తామన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతులతో ఏర్పడ్డ ఏకైక సంఘంలో కీలక భాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలిపారు,నా నియమానికి సహకరించిన అసోసియేట్ అధ్యక్షులు దుస్స శివశంకర్, టి ఆర్ ఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బాలరాజు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్, హనుమకొండ టి ఆర్ ఎస్ పి అధ్యక్షులు డా.చందా మల్లయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు, జిల్లా నాయకులు బిల్లా యాదగిరి, పాసిగంటి రాజేంద్రప్రసాద్ కాకతీయ యూనివర్సిటీ టి ఆర్ ఎస్ పి నాయకులు గోనె వంశీ, సాయిరాం,సాయి వికాస్ పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వం



**వర్ధన్నపేట,17డిసెంబర్,తరంగాలు :** కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పి అసత్య ప్రచారాలతో పబ్బం గడుపుతోందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. డిసెంబర్ 9వ తేదీ సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా రైతు పండుగ పేరుతో మహబూబ్ నగర్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి రైతులకు రెండు లక్షల వరకు ఉన్న రుణాన్ని మాఫీ చేస్తున్నామని చెప్పి అన్ని ప్రధాన పత్రికల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్న ప్రభుత్వం బహిరంగ సభ ముగిసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఆర్భాటంగా చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో మాఫీ అయిన మొత్తాన్ని జమ చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అసత్య ప్రచారాలు అబద్ధపు మాటలు మానుకొని పనులు చేసి చేతల్లో చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆరు గ్యారెంటీల పేరుతో ఇప్పటికే ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా కూడా రైతులను మభ్యపెట్టి బ్యాంకుల చుట్టూ కాళ్లు అరిగేలా తిప్పుకుంటుందని ఇలా చేయడం వల్ల రైతులు తమ పనులు మానుకొని ఎంతో నష్టపోవాల్సి వస్తుందని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా సక్రమంగా పనిచేయాలని,వెంటనే కొత్త రేషన్ కార్డులను ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని ప్రతి మహిళకు 2500 రూపాయల పెన్షన్ ఇస్తానన్న ప్రభుత్వం వాగ్దానాన్ని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.వృద్ధులకు 4000 పెన్షన్ వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్ వెంటనే అమలు చేయాలని లేదంటే ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై పోరాటం చేస్తామని కాంగ్రెస్ నాయకులను తిరగకుండా చేస్తామని అన్నారు.

# అర్బన్ రెసిడెన్షియల్ స్కూలులో వైద్య ఆరోగ్య శిబిరం

మెటర్నటీ హాస్పటల్ వైద్యాధికారిని డాక్టర్ గీత



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 17 (తరంగాలు)** మంగళవారం హనుమకొండ కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ల ఆదేశాల మేరకు గవర్నమెంట్ మెటర్నటీ హాస్పటల్ పీపీ యూనిట్ వైద్యాధికారిని డాక్టర్ గీత ఆధ్వర్యంలో లష్కర్ బజారులోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూలులో విద్యార్థులకు ఆరోగ్య శిబిరం నిర్వహించారు.రెసిడెన్షియల్ స్కూల్లోని మొత్తం సుమారు 70 మంది విద్యార్థులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చిన అనంతరం వైద్యాధికారిని డాక్టర్ గీత విద్యార్థులందరికీ చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వివిధ రకాల వ్యాధులు ప్రబలకుండా గై కొనాల్సిన చర్యలపై అందరికీ ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ కే దీప,లిల్లీ మేరీ,సూపర్వైజర్ శంకేసి రాజేష్, ఏఎన్ఎం రున్ని షా భాను,ఆశా కార్యకర్తలు అరుణ,స్వప్న, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి కి ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్..



**చెన్నారావుపేట,డిసెంబర్ 16, తరంగాలు :** చెన్నారావుపేట మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంజూరు చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ తెలిపారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ గత 10 ఏళ్లు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే విధంగా అంబులెన్స్ సౌకర్యాన్ని తీసుకువచ్చారని అన్నారు.పేద ప్రజలు ఇబ్బందులకు గురి కావొద్దని వైద్యం త్వరగా అందించాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో మండల కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ కు, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మండల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు.నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఆహర్నిషలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే దొంతి కి మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో డాక్టర్లు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి, వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధు సుధన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్,జోరు వీరయ్య గౌడ్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్,నాయకులు చేవ్వ వెంకన్న,మెంతుల రమేష్, నారాయణ రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేత్కర్ విగ్రహాలకు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు





**నర్సంపేట ఆర్సీ,17డిసెంబర్, తరంగాలు :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అంబేత్కర్ విగ్రహాలకి వినతి పత్రం అందజేశారు.లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఒడీసీఎంస్ ఛైర్మెన్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు,జిల్లా పార్టీ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు, సర్పంచ్లు,ఎంపిటిసి, కౌన్సిలర్స్, మండల నాయకులు మండల అనుబంధ కమిటీ బాధ్యలు,యూత్ నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# దేవుడి సొమ్ముకే రక్షణ లేదు ఇక ప్రజల సొమ్ముకు రక్షణ ఎక్కడుంది

**-కొండా సురేఖ కాదు కాసుల సురేఖ,కాసుల కోసం కోడెలను కబేళాలకు పంపిన కసాయి**

**-బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి**





**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 17 (తరంగాలు)**
వేములవాడ రాజన్న కోడెలను మంత్రి కొండా సురేఖ సిఫారసుతో అక్రమంగా కబేళాలకు తరలించిన పాపానికి,పాప ప్రక్షాళన కోసం,ప్రాయశ్చిత్తం కోసం రాజన్న సన్నిధిలో శాంతిహెూమం నిర్వహించి, హన్మకొండ నుండి తెచ్చిన కోడెను సమర్పించి, వేములవాడ మున్సిపల్ ఛైర్మెన్ రామతీర్థపు మాధవిరాజు ఇతర సీనియర్ నాయకులతో కలిసి వేములవాడ గోషాలను శుద్ధి చేసారు.అనంతరం రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..పరమేశ్వరుడికి ఆగ్రహం వస్తే మూడో కన్ను ముల్లోకాలు విలయతాండవం ఆడుతాయి.అలాంటిది ఏకంగా శివుడి వాహనమైన నంది నే కబేళాలకు తరలించి కాంగ్రెస్ పార్టీ తన గొయ్యి తానే తీసుకుంది.కొండా సురేఖ కాశీకి వెళ్ళినా ఆమె పాపం పోదు. ఎందుకంటే స్వయంగా ఆ రాజన్న కోడెనే అపచారం చేసింది.కొండా సురేఖ కాదు ఆమె కాసుల సురేఖ,కాసుల కోసం కోడెలను కబేళాలకు పంపిన కసాయి సురేఖ ఆమె అమ్మింది కోడెలను కాదు కోట్లాది హిందువుల ఆచారాలను, నమ్మకాలను, విశ్వాసాలను.పరమ శివుడు, ఆదిదేవుడు, రుద్రేశ్వరుడు వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించిన పాపానికి, పాప ప్రక్షాళన కోసం, ప్రాయశ్చిత్తం కోసం ఓరుగల్లు ప్రజల తరుపున,తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ లోని రాజన్న భక్తుల తరుపున,కోట్లాది హిందువుల పక్షాన బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో వేములవాడకు కోడె మొక్కులు చెల్లించుకోవడం జరిగింది.రాజు తప్పు చేసినా,మంత్రి తప్పు చేసినా ఆ ప్రభావం రాజ్యం మీద,ప్రజల మీద కూడా ఉంటుంది.కాబట్టి ఆ ప్రభావం నుండి ప్రజలను రక్షించుకోవడం కోసమే బీ ఆర్ ఎస్ పక్షాన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఓరుగల్లు ఒక గొప్ప శైవ క్షేత్రం.అడుగడుగునా శివాలయాలలో విలసిల్లుతున్న గడ్డ,సుమారు 400 ఏళ్లపాటు ఓరుగల్లు రాజధాని కేంద్రంగా పాలన చేసిన కాకతీయులు గొప్ప శివ భక్తులు.అలాంటి,ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ,ప్రజా విశ్వాసాలకు విరుద్ధంగా స్వయంగా తన సిఫారసుతో రాజన్న కోడెలను కోతకు పంపి ప్రజల నమ్మకాలను, మనోభావాలను హత్య చేసింది మంత్రి కొండా సురేఖ కాబట్టి,అంతటి అపచారానికి ప్రాయశ్చిత్తంగా,ఓరుగల్లు బిడ్డగా, శివ భక్తుడిగా ఆ పరమ శివుడికి శాంతి కలిగించడం కోసం శాంతి హెూమం నిర్వహించి,కోడె ను చెల్లించడం జరిగింది.ఈ రాష్ట్ర ప్రజల పేగుబంధమైన బీ ఆర్ ఎస్ పార్టీకి ఈ ప్రజల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత ఉంది కాబట్టే ఈ ప్రయత్నం.కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రం రావాలని ముడుపు కట్టడం జరిగింది.ఆ దేవుడి ఆశీస్సులతో ఆ కోరిక నెరవేరింది.తెలంగాణ ఉద్యమానికి కూడా ఉద్యమం లో పుడితే ఒక్కటి సత్తే రెండు రాజన్న ఓ రాజన్న అంటూ,రాతిబొమ్మల్లోన కొలువైన శివుడా అంటూ వైరభక్తితో సైతం పాటలు పాడుతూ ఆ పరమ శివుడి ఆశీస్సులతో ఉద్యమాన్ని నడపటం జరిగిందన్నారు.కొండా సురేఖ చేసిన ఈ పాపం కాశికి పోయినా పోదు.ఎందుకంటే స్వయంగా నంది వాహనాన్నే అపచారం చేసారు.బాధ్యతగల మంత్రి పదవిలో ఉండి,ఇంకా ఘటన పై సమాధానం చెప్పలేదు.కాబట్టి తక్షణమే, వేములవాడ రాజన్న సన్నిధిలో వరుసగా జరుగుతున్న ఈ అపచారాల పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.మంత్రి కొండా సురేఖ ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి.లేదా వారే నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలి.ఈ కోడెల అమ్మకంలో ప్రధాన పాత్ర ధారులందరి పై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.దేవుడి సొమ్ము, హుండీ లో భక్తులు సమర్పించిన కానుకలను 2 కోట్ల రూపాయలు దోచుకొని కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహించి 32 వేల కు ఒక్క బిర్యానీ చొప్పున వంద బిర్యానీలు తిన్నారు.దేవుడి సొమ్ముకే రక్షణ లేదు ఇక ప్రజల సొమ్ముకు రక్షణ ఎక్కడుంది.దేవుడి సొమ్ముకు ధర్మ కర్తగా ఉండాల్సిన ప్రభుత్వమే దేవుడి గల్లాపెట్టెను దొంగతనం చేస్తుంది.దేవుడి కోడెలకు,ఆలయ ఆచారాలకు, దేవుడి సొమ్ముకి ధర్మకర్తగా ఉండాల్సిన దేవాదాయ శాఖ మంత్రే హుండీలకు కన్నాలు వేస్తుంది.మిమ్మల్ని ప్రజలు క్షమించినా ఆ భగవంతుడు క్షమించడు.ధర్మం జోలికి వెళ్లిన ఎవ్వరు కూడా పొడుగేళ్ళలేదు.భారత రాష్ట్ర సమితికి ఈ అంశాన్ని రాజకీయం చెయ్యాలని చూడటం లేదు. మాకు రాజకీయాలు చెయ్యడానికి అనేక సమస్యలున్నాయి.కానీ, ప్రజల విశ్వాసాలను కాపాడాల్సిన బాధ్యత ఉంది. కాబట్టి,కేటీఆర్ సూచనల మేరకు ఒక శివ భక్తుడిగా, ఓరుగల్లు బిడ్డగా శాంతి హెూమం నిర్వహించడం జరిగింది.ప్రజల సొమ్ముకు ధర్మకర్తలుగా ఉండాల్సిన ప్రభుత్వం ఆఖరికి దేవుడి సొమ్ము కూడా ధర్మకర్తలుగా ఉండటం లేదు. ఇంతకంటే ఇంకొకటి ఉంటుందా? దేవుడి మీద ఓట్లు వేసి మాట తప్పిందన్నందుకే మేడారంలో వేలాది చెట్లు నేలకొరిగాయి. ఇటీవల భూకంపం వచ్చింది.ఇప్పుడు ఏకంగా ఆ పరమేశ్వరుడి నంది వాహనాలను, కోడెలను కబేలాలకు తరలించి అత్యంత పాశవికంగా హింసించి హత్య చేశారు.రేపు జరిగే నష్టానికి ఎవరు కారణం.కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి దీనికి బాధ్యత వహిస్తూ తక్షణమే స్పందించాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**- మండల ప్రత్యేక అధికారులు అన్ని సంక్షేమ శాఖల వసతి గృహాల అధికారులతో కలెక్టర్ సమీక్ష.**




**వరంగల్ 17 డిసెంబర్, తరంగాలు :**
వసతి గృహాల నిర్వహణపై సంబంధిత అధికారులు, వార్డెన్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో వసతి గృహాల నిర్వహణ,ఏక రీతి ఆహార ప్రణాళిక అమలు,పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల్లో నూతన ఏక రీతి ఆహార ప్రణాళిక పక్కాగా అమలు జరగాలన్నారు.ప్రతి విద్యార్థికి ఆరోగ్య చార్ట్, వైద్య శిబిరాల ఏర్పాటు, పారిశుద్ధ్యం పటిష్టంగా అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు.వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమయ్యే నోటు టెక్స్ట్ పుస్తకాలు, బ్లాంకెట్లు తదితర వివరాల ఇండెంట్ను రెండు రోజుల్లోగా సమర్పించాలని సూచించారు. వంట సరుకులు నిలువ గది తరచుగా పరిశీలించి రక్షణ చర్యలు తీసుకొంటు హైజినిక్ పాటించేలా పర్యవేక్షించాలన్నారు.పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రణాళిక బద్ధంగా పాఠ్యాంశాల వారీగా విద్యార్థులను బోధించి 100శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్,జిల్లా ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు,ఆర్ సి ఓ లు, డి సి ఓ లు, డి ఎస్ డి ఓ లు, వసతి గృహాల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వంగూరులో తీవ్ర చలిగాలులు



**వంగూరు, 17 డిసెంబర్, తరంగాలు :**
వంగూరు మండల పరిధిలో మంగళవారము తీవ్ర చలిగాలులు వీస్తుండడంతో ఈరోజు 12 గంటల వరకు 19 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. గత ఐదు రోజులుగా రాత్రి వేళ 11 గంటల వరకు బాగా చలి వేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇందుకు తోడు జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఆస్తమా రోగులు ఈ తీవ్ర చలిగాలులకు తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

# గ్రామీణ యువత ప్రతిభను వెలికితిసేందుకే సీఎం కప్






**-రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ**


**-ఓ సిటీ స్టేడియంలో సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలను వర్చువల్ గా ప్రారంభించిన మంత్రి కొండ సురేఖ**

**వరంగల్, 17 డిసెంబర్, తరంగాలు :**
గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడా ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించి ఒలింపిక్స్ లో పథకాలు సాధించాలనే లక్ష్యంతో సీఎం కప్ ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. మంగళవారం వరంగల్ ఓ సిటీ స్టేడియంలో సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలను మంత్రి కొండ సురేఖ వర్చువల్ గా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, వర్చువల్ ద్వారా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా గ్రామీణ, పట్టణ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వయంగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం కల్పిస్తూ, బడ్జెట్‌లో క్రీడలకు 375 కోట్ల రూపాయలు కేటాయించిందని మంత్రి అన్నారు.మొత్తం నాలుగు అంచెల్లో(గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్ర) పోటీలు జరుగుతున్నాయని తెలిపారు.వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లోని దాదాపు 6000 మంది క్రీడాకారులకు గ్రామీణ, మండల, మునిసిపల్ స్థాయిల్లో పలుక్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా జిల్లా స్థాయికు ఎంపికైనారని అన్నారు.పారా ఒలింపిక్ క్రీడల్లో జాతీయ పథకాన్ని ఎగరవేసిన దీప్తి జీవన్ జ్యోతిని,జిల్లాకు వన్నె తెచ్చిన మరో ఎంతో మంది క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి, ఏకాగ్రతకు, పోటీ తత్వానికి పెంచడానికి ఉపయోగపడతాయని అన్నారు.క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహ పడొద్దని, ముఖ్యంగా కోచ్ లు ఓడిపోయిన క్రీడాకారులకు మానసిక స్థైర్యం కల్పించాలని మంత్రి సూచించారు.



**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ**
గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని అన్నారు. ఈరోజు నుండి 21 వ తేదీ వరకు వరంగల్ లోని ఓ సిటీ స్టేడియంలో, చింతల్ మైదానంలో 36 క్రీడాంశాల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచి, రాష్ట్ర స్థాయిలో అధిక పతకాలు సాధించి వరంగల్ జిల్లాను అగ్రగామిగా నిలపాలని కోరారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో రాణిస్తేనే జీవితంలో ఎదుగుతారని అన్నారు.విద్యార్థి రోజూ నడక, పరుగు వ్యాయామం చేస్తేనే ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికై క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, జిల్లా అధికారులు,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాస్ యాదవ్ జిల్లా అధ్యక్షులు వెంకటరమణ కార్యదర్శి ధనరాజ్ పుశు, పీఈటీలు, కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జన వికాస ఆధ్వర్యంలో
# ఘనంగా వికాస పిల్లల దినోత్సవం




**వర్ధన్నపేట,17డిసెంబర్,తరంగాలు :** జన వికాస ఆధ్వర్యంలో వికాస పిల్లల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని బాల వికాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన వికాస పిల్లల జన్మదిన వేడుకల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి హాజరయ్యారు.వికాస పిల్లల దినోత్సవం సందర్భంగా కేక్ కోసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను అక్కున చేర్చుకొని వారికి జన్మదిన వేడుకలు జరపడంలో మహిళలు భాగస్వాములు కావడం హర్షణీయం అన్నారు.అదేవిదంగా అనాథ పిల్లలను ఆదరించి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ లత,అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్ సుజాత,బాల వికాస ప్రతినిధులు అమూల్య, జ్యోతి,నరేష్,రాణి,ఫాతిమా,అనురాధ,స్వాతి,చందన,తదితరులు పాల్గొన్నారు.

















